# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జనవరి 9, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రైతులకు గుడ్ న్యూస్.. నేటి నుంచి రైతుబంధు జమ

**నల్లగొండ టౌన్:** యాసంగి సీజన్ రైతుబంధు డబ్బుల జమ నేటి నుంచి వేగవంతం కానుంది. గత డిసెంబర్ 12న రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. మొదటి రోజు ఎకరంలోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమచేసే ప్రక్రియ ప్రారంభమైంది. అయితే ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైనా నిధుల లేమితో ఈ ప్రక్రియ నత్తనడకన సాగింది. ప్రక్రియ ప్రారంభమై 26 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కేవలం ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమయ్యాయి. దీంతో రైతులు అసలు రైతుబంధు డబ్బులు వస్తాయా.. రావా అన్న మీమాంసలో ఉన్నారు.

ప్రతి రోజు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. యాసంగి పెట్టుబడులకు ఉపయోగపడుతాయన్న రైతుబంధు డబ్బులు జమకాకపోవడంతో పెట్టుబడుల

- మిగతా 2వ పేజీలో



# గ్యారంటీల అమలుకు మంత్రివర్గ ఉపసంఘం

**చైర్మన్‌గా భట్టివిక్రమార్క..**
**సభ్యులుగా శ్రీధర్‌బాబు, పొంగులేటి**
**అర్హులందరికీ పథకాల ఫలితాలు అందాలి**
**ప్రజాపాలన దరఖాస్తులపై సమీక్షలో**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

**హైదరాబాద్:** ఆరు గ్యారంటీలకు వచ్చిన ప్రతి దరఖాస్తును లోతుగా పరిశీలించాలని, అర్హులందరికీ పథకాల ఫలితాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులపై సచివాలయంలో సోమవారం సీఎం అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులపై ముఖ్యమంత్రికి ఉన్నతాధికా రులు వివరించారు. 100 రోజుల్లోగా హామీల అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వారికి ఆయన సూచించారు. దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా, పారదర్శ కంగా జరగడానికి వీలుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క చైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా మంత్రివర్గ ఉపసం ఘాన్ని ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

### చిత్తశుద్ధితో హామీల అమలు: పొంగులేటి, పొన్నం

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం వివరాలను వారు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిర్దేశిత గడువు తేదీలోపు ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. పొంగులేటి మాట్లాడుతూ.. "ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లోని రెండు హామీలను ఇప్పటికే అమ లు చేశాం. ప్రజాపాలనలో గ్యారంటీ పథకాలకు 1.05 కోట్ల దరఖాస్తులు రాగా.. ఇతర అంశాలపై మరో 20 లక్షల అర్జీలు వచ్చాయి. వీటిలో రేషన్ కార్డులు, భూములకు సంబంధించినవి ఉన్నాయి. మొత్తంగా 1.25 కోట్ల దరఖాస్తులు రాగా.. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఈ నెల 25 నుంచి 30 వరకు డేటా ఎంట్రీ పూర్తవుతుంది. ఇప్పటికే 30-40 శాతం డేటాను పొందుపరిచారు. ఆధార్, ఓటర్ కార్డు లేదా కుటుంబంలోని ఇతర కార్డులకు దరఖాస్తులు అనుసం ధానం అవుతాయి. ఆ దరఖాస్తులను మంత్రివర్గ ఉపసంఘం క్రోడీకరించి, విధివిధానాలు రూపొందిస్తుంది. రేషన్ కార్డులపై కూడా స్పష్టత ఇస్తాం. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవడం వీలుపడనివారు ఎవరైనా ఉంటే.. తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్జీల పరిశీలన తర్వాత గ్రామాల్లోనే అర్హుల జాబితా ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు నైతిక విలువలకు

- మిగతా 2వ పేజీలో

## అసమర్థ అధికారులను నియమించుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దు

**ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి**
**అయిదు ఉమ్మడి జిల్లాలఅభివృద్ధిపై సమీక్ష**
**నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తాం**
**12 లోక్‌సభ స్థానాలను కచ్చితంగా నెగ్గాలని నిర్దేశం**

**హైదరాబాద్:** "మీ చుట్టాలనో, అనుచరులనో అసమర్థులైన అధికారులను మండలాల్లో నియమించుకుని మీకు అనుకూలంగా పనులు చేయించుకుంటే కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుంది. దాన్ని నేను సహించను. ప్రతి అధికారి ఏం

- మిగతా 2వ పేజీలో



## కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌పై సమగ్ర అధ్యయనం

**ముంపును అరికట్టేందుకే నీటిపారుదల శాఖ నిర్ణయం**

**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేయించాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు చేపట్టిన మూడు బ్యారేజీలకు సంబంధించి విడివిడిగా గతంలో అధ్యయనం జరిగింది. దీనివల్ల వరద గరిష్ఠంగా వచ్చినపుడు బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల కలిగే ముంపును అంచనా వేయడం సాధ్యం కాదని, అన్నింటినీ కలిపి బ్యాక్ వాటర్ ప్రభావంపై అధ్యయనం చేసి, దీని ఆధారంగా ముంపును అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు నీటిపారుదలశాఖ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. గత ఏడాది మే నెలలో సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీఓ) రాసిన లేఖలో కూడా బ్యాక్ వాటర్ ప్రభావానికి సంబంధించిన విశ్లేషణ నివేదిక గురించి పేర్కొన్నట్లు తెలిసింది. బ్యారేజీ టాప్ బండ్ లెవల్(టీబీఎల్) తగినంత మేర ఉందా లేదా అన్నది నిర్ధారించడానికి బ్యాక్‌వాటర్ అధ్యయనం కీలకమని పేర్కొన్నట్లు సమాచారం. ఏడాది కిందట కరకట్టలు, గైడ్‌బండ్‌లు దెబ్బతింటున్నాయని, డిజైన్‌లు, డ్రాయింగ్‌లు ఇవ్వాలని కాళేశ్వరం ఇంజినీర్లు

- మిగతా 2వ పేజీలో



## పథకాల రద్దుకు కుట్ర

- అప్పులు, శ్వేతపత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు: కేటీఆర్
- కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనితీరులో మార్పులు
- తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమే
- నిజామాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో ప్రసంగం

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేస్తే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ విధానాలను ఎండగడతామన్నారు. తెలంగాణభవన్‌లో సోమవారం జరిగిన నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు, గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాల రద్దు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే ఎంపికైన దళితబంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ పథకం లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వ విధానాలతో నష్టపోతున్న దళితులు, బీసీలకు తాము అండగా నిలుస్తామని చెప్పారు.

**శ్వేతపత్రాల పేరిట డ్రామా:** ఎన్నికల్లో

- 2వ పేజీలో




## 'ఒరిజినల్ ఆధార్' తప్పనిసరి..

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే**
**ఏ గుర్తింపుకార్డు అయినా ఓకే**
**పాన్‌కార్డు తీసుకోవడం సాధ్యం కాదు**
**ఎక్స్ వేదికగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పోస్ట్**

**హైదరాబాద్:** ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతిని మహిళలు వినియోగించు కోవాలంటే ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పనిసరి అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. గుర్తింపుకార్డులో ప్రయాణికురాలి ఫొటో, అడ్రస్ స్పష్టంగా కనిపించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఏ ఒరిజినల్ కార్డు అయినా సరే ఈ పథకానికి వర్తిస్తుందని ఆయన 'ఎక్స్'వేదికగా సోమవారం పోస్టు చేశారు. అయితే పాన్‌కార్డు మాత్రం చెల్లుబాటు కాదని పేర్కొన్నారు. పాన్‌కార్డుపై అడ్రస్

- మిగతా 2వ పేజీలో



## బోర్డు పర్యవేక్షణలో ఏపీకి 'సాగర్' నీటి విడుదల

**కుడి కాలువ గేట్లు తెరిచిన కేఆర్ఎంబీ ఇంజినీర్లు**
**కేఆర్ఎంబీ నిర్ణయంపై తెలంగాణ అభ్యంతరం**
**నేడు రెండు రాష్ట్రాలతో బోర్డు ప్రత్యేక భేటీ**

**హైదరాబాద్:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా బోర్డు సోమవారం నీటిని విడుదల చేసింది. పది రోజుల్లో అయిదు టీఎంసీలను ఆ రాష్ట్రానికి విడుదల చేసేందుకు బోర్డు

- మిగతా 2వ పేజీలో

## నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

**అవిశ్వాసానికి అనుకూలంగా 41 మంది ఓటు**
**వ్యతిరేకించిన ఐదుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు**

**నల్లగొండ టూటౌన్:** నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ సైదిరెడ్డిపై అవిశ్వాసం పెట్టాలని గత నెల 8వ తేదీన కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా.. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 50 మంది సభ్యులున్న కౌన్సిల్‌లో అవిశ్వాస సమావేశానికి 47 మంది హాజరయ్యారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి

- 2వ పేజీలో


## త్వరలోనే కేటీఆర్, కవిత జైలుకు: రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, కవిత, ఎర్రబెల్లి దయాకర్ రావులపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కొడుకు కేటీఆర్, కూతురు కవిత త్వరలోనే జైలుకు వెళ్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మునుగోడులో తనను ఓడిగొట్టేందుకు కుట్ర చేశాడని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన మునుగోడులో భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఖబడ్దార్.. ఇక రాజకీయాల నుండి రిటైర్ అయ్యి వెళ్లిపో అని సూచించారు.

## ఆరు గ్యారంటీలకు నిధులెలా తెస్తారు?

**బీఆర్ఎస్ చేసిన 6 లక్షల కోట్ల అప్పులు ఎలా తీరుస్తారు: బండి**



**హైదరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో జరిగిన రూ. 6 లక్షల కోట్ల అప్పును ఎలా తీరుస్తారో, ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎలా అమలు చేస్తారో, నిధులు ఎక్కడి నుంచి తెస్తారో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రచారం చేసిందని, ఎన్నికల్లో లబ్ధి కోసమే ఆరు గ్యారంటీలు

- మిగతా 2వ పేజీలో

# రైతులకు గుడ్ న్యూస్.. నేటి నుంచి రైతుబంధు జమ

(మొదటి పేజీ తరువాయి)

కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులు..**



జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులు రైతుబంధు పథకానికి అర్హులు కాగా ప్రతి సీజన్‌లో ప్రభుత్వం రూ.624,14,84,629 వారి ఖాతాల్లో జమ చేస్తుంది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 1,14,542 మంది ఖాతాల్లో మాత్రమే రూ.27 కోట్లు జమ చేసినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు చెపుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం రాష్ట్ర స్థాయి వ్యవసాయశాఖ అధికారుల సమావేశంలో రైతుబంధు పథకం డబ్బులు వేగంగా రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశంతో సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం డబ్బులను జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు చెపుతున్నాయి. దశల వారీగా జిల్లా వ్యాప్తంగా మిగిలిన నాలుగు లక్షలకు పైగా రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమకానున్నాయి. జనవరి నెలాఖరు నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేసినట్లు తెలుస్తోంది.

# గ్యారంటీల అమలుకు మంత్రివర్గ ఉపసంఘం

(మొదటి పేజీ తరువాయి)

తిలోదకాలిచ్చారని, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. “ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటికీ కాంగ్రెస్ కట్టుబడి ఉంది. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే విమర్శలు చేయడం సరికాదు. 32 వైద్య కళాశాలలకు బదులు.. 32 వాట్సప్ యూనివర్సిటీలు పెడితే అధికారంలోకి వచ్చే వారమని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బట్టి.. ప్రజాస్వామ్యంపై ఆయనకు ఎంత విశ్వాసం ఉందో అర్థమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేస్తే.. భారాస స్వేదపత్రాలు విడుదల చేసింది. దాంతో పాటు వారి సౌధాలు, భవనాల లెక్కలు కూడా చెప్పాలి. ప్రభుత్వం ఏర్పడిన కొన్నాళ్లకే భారాస నేతలు ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? భారాస అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాకుండా పూర్తిగా దివాలా తీయించింది. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తోంటే.. ఆటోవాళ్లను ప్రతిపక్ష నేతలు రెచ్చగొట్టి ధర్నా చేయిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ.. రాష్ట్రం కోసం ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలపడానికి అవకాశమిచ్చాం. భారాస ప్రభుత్వం ధర్నా చౌక్‌ను ఎత్తేసింది. నియంతృత్వంగా పాలించింది. సామాన్యులు ప్రజాభవన్‌కు వస్తోంటే భారాస నేతలు ఓర్వలేకపోతున్నారు. చట్టాలకు లోబడి వ్యవహరించకపోతే కఠిన చర్యలు తప్పవు. అసత్య ప్రచారాలు చేస్తే మాజీ మంత్రులపైనా చర్యలు తీసుకుంటాం” అని పొన్నం హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలు ఇంకా తాము అధికారంలోనే ఉన్నట్టు మైకంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దరఖాస్తుల డేటా ఎంట్రీకి 30 వేల మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారని తెలిపారు.

# కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌పై సమగ్ర అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీఓ) అధికారులను కోరారు. బ్యాక్‌వాటర్ ప్రభావంపై సమీకృత అధ్యయనం చేయనందున మట్టాలు నిర్ణయించడంలో సమస్య ఏర్పడినట్లు సీడీఓ ఇంజినీర్లకు లేఖ రాసినట్లు తెలిసింది. ప్రధాన గోదావరితో పాటు మానేరు నుంచి మట్టి, ఇతరత్రా ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున బ్యారేజీల వద్ద సెడిమెంటేషన్(పూడిక ప్రభావం)పై అధ్యయనం చేయాలని సీడీఓ సూచించినట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం బ్యారేజీకి సీపేజీ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం గురించి చర్చ జరుగుతోంది. నేషనల్ డ్యాం సేఫ్టీ, జలసంఘం అధికారులు కూడా ఈ అంశానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కలిపి 108 కిలోమీటర్ల దూరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం చేసి పంపుహౌస్‌ల మట్టాలు, ఫ్లడ్ బ్యాంకులు, గైడ్‌బండ్‌ల నిర్మాణం చేపడితే ముంపు సమస్య ఉండదనే అభిప్రాయం నిపుణులు వ్యక్తం చేస్తుండగా, తాజాగా నీటిపారుదలశాఖ కూడా ఇదే నిర్ణయాన్ని తీసుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించుకొంది. పంపుహౌస్‌లు ఎంత ఎత్తులో నిర్మించాలి, ఏ బ్యారేజిలో పూర్తిస్థాయి నీటిమట్టం ఎంత ఉండాలి.. ఇలా అన్నింటికీ సమీకృత బ్యాక్‌వాటర్ సర్వే అవసరమని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఓ బ్యారేజి దిగువన గైడ్‌బండ్ నదికి రెండువైపులా కోతకు గురైనట్లు, ఎగువ భాగంలో రెండువైపులా ఫ్లడ్‌బ్యాంక్ దెబ్బతిన్నట్లు గుర్తించారు. వీటన్నింటికీ డిజైన్లు ఇవ్వడానికి మట్టి నమూనాలతో సహా అనేక అంశాలు కావాలని కోరినా ఇప్పటివరకూ వివరాలు అందలేదని తెలిసింది.

# ‘ఒరిజినల్ ఆధార్’ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఉండదని, అందువల్ల ఆ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం సాధ్యం కాదని చెప్పారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులు చూపించాలని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా.. ఇప్పటికీ కొంతమంది స్మార్ట్ ఫోన్‌లో ఫొటో కాపీలు, కలర్ జీరాక్స్ చూపిస్తున్నారన్న విషయం ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులకు గురవడంతో పాటు ప్రయాణ సమయం కూడా పెరుగుతోందన్నారు. ఫలితంగా ఇతర ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని వ్యాఖ్యానించారు. మహిళా ప్రయాణికులందరూ ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తీసుకోవాలని కోరారు. ఒరిజినల్ గుర్తింపుకార్డు లేకుంటే కచ్చితంగా డబ్బు చెల్లించి టికెట్ తీసుకోవాలని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం తెలంగాణ ప్రాంత మహిళలకే వర్తిస్తుందని, ఇతర రాష్ట్రాల మహిళలు చార్జీ చెల్లించి విధిగా టికెట్ తీసుకుని సహకరించాలని ఎండీ సజ్జనార్ తెలిపారు.

**వాదనలకు దిగొద్దు...:** ’ఎలాగూ ఉచితమే కదా. జీరో టికెట్ ఎందుకు తీసుకోవడం’అని కొందరు సిబ్బందితో వాదనకు దిగుతున్నారని ఇది సరికాదని ఆయన తెలిపారు. జీరో టికెట్ల జారీ ఆధారంగానే ఆ డబ్బును ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని చెప్పారు. జీరో టికెట్ లేకుండా ప్రయాణిస్తే.. సంస్థకు నష్టం చేసిన వారవుతారని వివరించారు. అందువల్ల ప్రతి మహిళ జీరోటికెట్ తీసుకోవాలని. ఒకవేళ టికెట్ తీసుకోకుండా ప్రయాణిస్తే.. అది చెకింగ్‌లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగం ప్రమాదంలో పడుతుందన్నారు. అలాగే సదరు మహిళ నుంచి రూ.500 జరిమానా వసూలు చేస్తారని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ విధిగా టికెట్ తీసుకుని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అసమర్థ అధికారులను నియమించుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారనేది ఇంటెలిజెన్స్ ద్వారా ప్రతిరోజూ నాకు తెలుస్తుంది. అధికారులు అవినీతికి పాల్పడితే మీకు కూడా చెడ్డపేరు వస్తుంది” అని ఎమ్మెల్యేలను సీఎం రేవంత్‌రెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో పోలీసు, రెవెన్యూ వ్యవస్థలతో నిక్కచ్చిగా, ప్రజలకు ఉపయోగపడేలా పనిచేయించుకోవాలని సీఎం సూచించారని సమాచారం. జనవరి 26 తరువాత వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా కష్టపడాలన్నారు. మొత్తం 17 నియోజకవర్గాల్లో 12కు తగ్గకుండా ఎంపీ స్థానాలు గెలవాలన్నారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిధి నుంచి ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.10 కోట్లు ఇస్తామని సీఎం వెల్లడించారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ)లో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లోని లోక్‌సభ నియోజకవర్గాలపై ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు సీతక్క(ఆదిలాబాద్), జూపల్లి కృష్ణారావు(నిజామాబాద్), కొండా సురేఖ(మెదక్), దామోదర్ రాజనర్సింహ(మహబూబ్‌నగర్), పొన్నం ప్రభాకం ̄(హైదరాబాద్), ఎమ్మెల్యేలు, పార్లమెంటరీ నియోజకవర్గాల నాయకులు, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులు సమావేశంలో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి.. వాటి పరిధిలోని లోక్‌సభ నియోజకవర్గాల్లో తాజా రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో భారాస, భాజపా, కాంగ్రెస్ పార్టీల బలాబలాల గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం గట్టిగా కృషి చేయాలని నేతలకు సూచించారు. ఈ నెల 26 తరువాత జిల్లాల్లో పర్యటిస్తానన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇంద్రవెల్లిలోనే భారీ సభ నిర్వహించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక కూడా తొలి బహిరంగ సభ అక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతివనం శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు ఆయన సూచించారు. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామన్నారు. అన్ని నియోజకవర్గాల అభివృద్ధిపై పర్యవేక్షణ బాధ్యతలను ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు అప్పగించారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనని స్పష్టం చేశారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మీడియాకు సమావేశాల వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే భారాస నేత కేటీఆర్



దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుకు వంద రోజులు గడువు ఉందన్నారు. భారాస వారు ఇచ్చిన హామీలన్నీ తొమ్మిదిన్నరేళ్లలో అమలు చేశారా అని ప్రశించారు. త్వరలో మహాలక్ష్మి పథకం కింద మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ, రూ.500కు గ్యాస్ సిలిండర్ అమలు చేస్తామని తెలిపారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ వారానికి రెండు లేదా మూడు రోజులు పార్టీ నేతలతో మాట్లాడతానని సీఎం చెప్పారని వివరించారు. కాళేశ్వరం బ్యాక్‌వాటర్ సమస్యపై, చెన్నూరులో కొత్త గనుల తవ్వకాలపై సీఎం సానుకూలంగా స్పందించారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన సాగుతోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లోని ప్రాజెక్టుల పనులు, రహదారులు, పోడు భూములు సహా పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తెలిపారు.

# పథకాల రద్దుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

గెలిచేందుకు ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రస్తుతం అప్పులు, శ్వేత పత్రాల పేరిట డ్రామాలు ఆడుతోందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేశామంటూ కాంగ్రెస్ మభ్యపెడుతోందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను ఇబ్బంది పెట్టేలా లైన్లలో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పనితీరు, పరిపాలన లోపాలను ఎండగట్టేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని చెప్పారు. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనితీరులో మార్పులుచేర్పులు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సరళి మేరకు బీఆర్ఎస్ మొదటి స్థానంలో ఉందన్నారు.

**కార్యకర్తలను కలవకుండా అడ్డుపడ్డారు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

అధిష్టానంతో కార్యకర్తలు కలవకుండా కొందరు నేతలు అడ్డుపడ్డారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఉద్దేశించి కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. తాను స్వయంగా కార్యకర్తలను కలిసేందుకు వస్తే రకరకాల అడ్డంకులు సృష్టించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ పనితీరు, ఓటమికి కారణాలపై నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ సీటు గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

**కాంగ్రెస్ గెలుపు కాదు.. బీఆర్ఎస్ ఓటమి : వేముల ప్రశాంత్‌రెడ్డి**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని మరిచిపోయి పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెడదామని కార్యకర్తలు తమకు భరోసా ఇచ్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్‌ది గెలుపు కాదని, బీఆర్ఎస్ ఓటమి మాత్రమేనన్నారు. నిజామాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశ అనంతరం తెలంగాణభవన్‌లో ప్రశాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజాదర్బార్ ప్రహసనంగా మారిందని, సీఎం రేవంత్ నెల రోజుల్లో ఒక్కసారి మాత్రమే పాల్గొన్నారన్నారు. ప్రజాదర్బార్ ద్వారా నెల రోజుల్లో పరిష్కరించిన సమస్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరిట ప్రజలను బలిపశువులను చేస్తూ దరఖాస్తుల స్వీకరణ పేరిట రోడ్లపైకి తెచ్చారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15వేలు చొప్పున ఇవ్వాలని ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ మీద అక్కసుతో జిల్లాల సంఖ్య తగ్గించాలని రేవంత్ అనుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు నిధులెలా తెస్తారు?

(మొదటి పేజీ తరువాయి)


ఇచ్చిందన్నారు. రాష్ట్రం అప్పుల పా లైందని తెలిసీ ఆరు గ్యారంటీలు ఎలా ఇచ్చారు? ఆ అప్పులు ఎలా తీరుస్తారో ప్రజలకు కాంగ్రెస్ వివ రించి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, గతంలోని డ్రగ్స్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం వెలికి తీయాలని డిమాండ్ చేశారు. నయీం అక్రమ ఆస్తులు, వాటి డాక్యుమెంట్లు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టాలని, ఈ కేసును తవ్వితే అన్ని పార్టీల నాయకుల బండారం బయటపడుతుందన్నారు. ఇందులో బీఆర్ఎస్ నేతల ప్రమేయమే ఎక్కువగా ఉందని ఆరోపించారు. గ్లోబరీనా సంస్థ తప్పిదాల వల్ల ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా రని, దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమా కాదా చెప్పా లన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది బీజేపీ ఎంపీలు గెలిస్తే ఎక్కువ నిధులు వస్తాయని, తెలంగాణ సమాజం ఆలోచించి బీజేపీని గెలిపించాలని కోరా రు. కాగా, తనకు ఈటలతో ఎలాంటి విభేదాలు లేవని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

# ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరాలో వేగం పెంచండి

**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

## జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్ష

**హైదరాబాద్:** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి ఈనెల 31లోగా బియ్యం సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లో ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బియ్యం లక్ష్యాలు చేరుకోవడంలో విఫలమైతే కలెక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సరఫరాల సంస్థ నుంచి జనవరి 31 నాటికి వానాకాలం సీజన్ బియ్యం 7.83 లక్షల టన్నులు, యాసంగి సీజన్‌కు 35 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉందని, తెలంగాణలోని మిల్లర్లంతా రాబోయే రోజుల్లో దాదాపు 42 లక్షల టన్నుల బియ్యాన్ని అందించాలని సూచించారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఎఫ్‌సీఐ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల సంస్థ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం పెద్దఎత్తున బియ్యం కేటాయింపులు అడిగిందని.. అయితే సరఫరాలో పనితీరు



తక్కువగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కస్టమ్ మిల్లింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సీఐకి అందిం చాలని అధికారులకు సూచించారు. “ఎఫ్‌సీఐకి డిమాండ్ మేరకు సీఎంఆర్ బియ్యాన్ని సరఫరా చేయడంలో జాప్యం చేస్తే తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర ప్రభావం పడు తుంది. మిల్లర్ల జాప్యంతో కార్పొరేషన్‌కు పెద్దఎత్తున నష్టం కలిగింది. గత 9-10 ఏళ్లలో రూ.58 వేల కోట్ల అప్పులు, రూ.11 వేల కోట్ల నష్టాల భారం పౌర సరఫరాల శాఖపై పడింది. అదనంగా మరో రూ.3 వేల కోట్ల వార్షిక వడ్డీ భారం మోయాల్సి వస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కిలో రూ.39 చొప్పున కొనుగోలు చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని రీసైకిల్ చేసి ఇతర అవసరాలకు మళ్లిస్తున్నట్లు దృష్టికి వచ్చింది.

# బోర్డు పర్యవేక్షణలో ఏపీకి ‘సాగర్’ నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అందిన సమాచారం మేరకు.. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్, నల్గొండ సీఈ అజయ్‌కుమార్ హైదరాబాద్‌లోని బోర్డు కార్యాలయానికి వెళ్లి నిరసన తెలిపారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టును ఏపీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టును తెలంగాణ నిర్వహిస్తున్నాయని బోర్డు ఛైర్మన్ శివ్‌నందన్ కుమార్‌కు ఈఎన్సీ వివరించారు. “నిరుడు నవంబరు 29న సాగర్ డ్యాం 13వ గేటు నుంచి ఏపీ భూభాగం వైపు అక్కడి ప్రభుత్వం అధీనంలోకి తీసుకుని, నీటిని విడుదల చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కేంద్ర బలగాలను మోహరించింది. డ్యాం వద్ద నవంబరు 29వ తేదీకి ముందున్న (యథాతథ) పరిస్థితి కొనసాగించాలని సూచించింది. అయినప్పటికీ ఏపీ వైపు డ్యాంపైకి తెలంగాణ ఇంజినీర్లను అనుమతించడం లేదు. అయిదు టీఎంసీలు కావాలని ఏపీ లేఖ రాయడంతో.. తెలంగాణ అభిప్రాయాన్ని బోర్డు కోరింది. తాగునీటి అవసరాల నేపథ్యంలో బోర్డు నిర్ణయం తీసుకోవచ్చంటూ జవాబు ఇచ్చాం. ఏపీకి కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసేందుకు తెలంగాణ ఇంజినీర్లు వెళ్లగా పోలీసు బల గాలు అనుమతించలేదు” అని బోర్డు ఛైర్మన్ దృష్టికి ఈఎన్సీ తీసుకెళ్లారు. ఏపీ స్వయంగా కుడి కాలువ గేట్ల నిర్వహణ చేపట్టి.. నీటిని విడుదల చేసుకుంటే అంగీకరించేది లేదన్నారు.

**ప్రాజెక్టును బోర్డుకు అప్పగించాలి:** కేంద్రం ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వుల అమలును మాత్రమే తెలంగాణ అడుగుతోందని, విభజన చట్టం ప్రకారం నిర్వహణ నిమిత్తం ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించాలనే విషయాన్ని ఎందుకు అంగీకరించడం లేదని కేఆర్ఎంబీ ఛైర్మన్ శివ్‌నందన్ కుమార్ ప్రశ్నించారు. రెండు రాష్ట్రాలు మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకుని ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. తెలంగాణ అభ్యంతరాల నేపథ్యంలో బోర్డుకు చెందిన సీఈ అజయ్‌కుమార్ గుప్తా, ఈఈలు శివశంకరయ్య, రఘునాథ్‌లను కేఆర్ఎంబీ హుటాహుటిన నాగార్జునసాగర్ డ్యాం వద్దకు పంపింది. వారి ఆధ్వర్యంలో ఏపీకి పది రోజుల పాటు అయిదు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కుడి కాలువ గేట్లను తెరిచారు. మరోవైపు, ఈ సమస్యపై చర్చించేందుకు తెలంగాణ నీటిపారుదల శాఖ, ఏపీ జలవనరుల శాఖ ఇంజినీర్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. కాగా, సాగర్ కుడి కాలువ గేట్ల నిర్వహణ, నీటి విడుదలను చూసేందుకు కూడా తమను కేంద్ర బలగాలు అనుమతించలేదని తెలంగాణ ఇంజినీర్లు నీటిపారుదల శాఖకు సమాచారం ఇచ్చారు. ఏపీ వైపు ఉన్న గేజ్‌ను(నీటిమట్టం) నమోదు చేయడానికి మాత్రమే అనుమతి ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

నర్సిరెడ్డితో పాటు బీజేపీ కౌన్సిలర్ బండారు ప్రసాద్ సమావేశానికి రాలేదు. 41 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు పైకి ఎత్తారు. వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు చేతులు ఎత్తారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి సస్పెన్షన్‌కు గురైన పిల్లి రామరాజుయాదవ్ తటస్థంగా ఉన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు 35 మందితో పాటు బీజేపీ కౌన్సిలర్లు నలుగురు, గత ఎన్నికలకు ముందు బీజేపీ, ఎంఐఎం నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఇద్దరు కౌన్సిలర్లు కూడా అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు ఎత్తడంతో 41 మంది మద్దతు లభించింది.

**ప్రభుత్వానికి నివేదిక:** నల్లగొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డిపై అవిశ్వాసం నెగ్గిన నేపథ్యంలో దీనికి సంబంధించిన వివరాలతో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ప్రభుత్వానికి నివేదిక పంపించారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, జనవరి 08: నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం అడిషనల్ కమిషనర్ హెల్త్ స్నేహ శబరీష్, ఫుడ్ సేఫ్టీ అధికారులు, కార్పొరేటర్ల తో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు ఆయా సర్కిళ్లలోని రెస్టారెంట్ లు, హెూటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై క్రమం తప్పకుండా తనిఖీలు చేసి శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షిస్తున్న నేపథ్యంలో ఆయా హెూటళ్లపై నిర్దేశించిన ప్రమాణాలు పాటించని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హెూటళ్లు, రెస్టారెంట్ లలో కిచెన్ పరిశుభ్రంగా ఉండేలా, అందులో వాడే పదార్థాలు నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా కల్తీ ఆహారం పై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్తీ ఆహారం పై ఫిర్యాదు అందిన వెంటనే పరీక్షించి సంబంధిత సంస్థను మూసివేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు ఈ.వి.డి.ఎం విభాగం సహకారంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ సహాయ సంచాలకులు బాలాజీ, నరసింహ రెడ్డి, కార్పొరేటర్లు సి.వి.రెడ్డి, శ్రవణ్, రాజశేఖర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, పద్మ వెంకట్ రెడ్డి ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్టార్మ్ వాటర్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, జనవరి 08: స్టార్మ్ వాటర్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం యాకుత్ పుర నియోజకవర్గం లో కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ తో కలిసి పలు నాలా పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తలాబ్ కట్ట నాలా పనులను పరిశీలించారు. పూర్తి కావడానికి భూసేకరణ చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ ను కోరగా ఆస్తుల సేకరణ పూర్తి చేసి మిగిలిపోయిన పనిని పూర్తి చేయాలని అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం కమిషనర్ రెయిన్ బజార్ నాలా పనులను పరిశీలించారు. వాటర్ లాగింగ్ లేకుండా చేయాలని ఆదేశించారు. యాకుత్ పుర లో రైల్వే ట్రాక్ కు ఆనుకొని ఉన్న మురుగు కాల్వ పాత రిటర్నింగ్ వాల్ ను పునరుద్ధరించి పనులను చేపట్టాలని అన్నారు. యకుత్ పుర లో వెహికిల్ అండర్ పాస్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వి.యు.పి వర్షపు నీరు నిల్వ లేకుండా ఇప్పుడే నివారణకు చర్యలకు తగిన ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎస్.ఈ దత్తు, జోనల్ కమిషనర్ వెంకన్న, మెయింటెనెన్స్ ఎస్.సి, కార్పొరేటర్లు మహమ్మద్ వాసి, డాక్టర్ సమీనా, నస్రీన్ సుల్తానా, ముజఫర్, అల్మదార్ వాలజహి శాఫా త్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి చెక్కు ను అందజేసిన ఎమ్మెల్యే లాస్య నందిత

కంటోన్మెంట్, జనవరి 8 (వాయిస్ టుడే ప్రతినిధి) నిరుపేద రోగులు అత్యవసర చికిత్స పొందేందుకు ఎల్వోసీ ఎంతో ఉపయోగపడుతోందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత తెలిపారు. ఎల్వోసీ విషయంలో ఏమాత్రం జాప్యం లేకుండా నిరుపేద రోగులకు త్వరగా సాయం అందేలా చూస్తామన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 7వ వార్డుకు చెందిన శ్రీదేవికి.. ఎమ్మెల్యే లాస్యనందిత లక్ష రూపాయల ఎల్వోసీ చెక్కును అందజేశారు. చెక్కును అందజేసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు కేబీ శంకర్ రావు, ఖదీరవన్ తదితరులు ఉన్నారు.



# బిజెపిలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు

**ఆ పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ డాక్టర్ హరిచరణ్, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ పుట్ట పాండురంగయ్య**

**కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్న నాయకులు**

**సొంతగూటికి చేరుకున్నందుకు ఆనందంగా ఉంది: డాక్టర్ హరి చరణ్**



అంబర్‌పేట, జనవరి 8బీ (వాయిస్ టూ డే) ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం బిజెపిలో చేరారు. పార్టీ కోర్ కమిటీ మెంబర్, ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ హరి చరణ్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ మెంబర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ పుట్ట పాండురంగయ్య, నాయకులు మందడి శ్రీనివాసరెడ్డి, ఎస్ బి వి ప్రవీణ్ కుమార్ యాదవ్, దాచేపల్లి సాయి సూర్య, సంగిశెట్టి నరేందర్, చిలుకూరి చంద్రమౌళి, చిట్టిపోలు శ్రీనివాస్, సుధాకర్, కందుల శ్రీనివాస్, సరళ తదితరులతోపాటు 200 మంది వాలంటీర్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీరికి కిషన్ రెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. గతంలో బిజెపిలో పనిచేసిన డాక్టర్ హరి చరణ్, డాక్టర్ పుట్ట పాండురంగయ్యలు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు ఆహ్వానం మేరకు తిరిగి సొంత గూటిలోకి వచ్చారు. దేశ రక్షణ, ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు తాము మళ్లీ బిజెపి పార్టీలో చేరుతున్నామని, అందుకు చాలా సంతోషంగా ఉందని డాక్టర్ హరి చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి. కృష్ణ యాదవ్, జి. ఆనంద్ గౌడ్, సి. కృష్ణ గౌడ్, పి. గోవర్ధన్ రెడ్డి, ఈ. అజయ్ కుమార్, శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ లిమిటెడ్ ఫన్ సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కిడ్స్ ఫ్యాషన్ షో 2024



అంబర్ పేట్, జనవరి 8 ( వాయిస్ టుడే ) హైదరాబాద్ ఉప్పల్, డిఎస్ఎల్ వర్చువల్ మాల్‌లో అన్ లిమిటెడ్ ఫన్ సంస్థ ఆధ్వర్యంలో కిడ్స్ ఫ్యాషన్ షో 2024 అంగరంగ వైభవంగా జరిగింది. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది పిల్లలు ఈ ఫ్యాషన్ షో లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. చిన్న చిన్న పిల్లలు బుడ్డి బుడ్డి డ్రెస్సులు వేసుకొని వాక్ చేస్తూ అలరించారు. ఈ కిడ్స్ ఫ్యాషన్ షోలో ఉత్తమ దుస్తుల ప్రదర్శనలో కేర్ మోడల్ హై స్కూల్ కి చెందిన శిగ నికున్ష్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు నికున్ష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి బహుమతి తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అన్ లిమిటెడ్ ఫన్ సంస్థ డైరెక్టర్ సోమేష్ ఆనంద్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే చదువుతో పాటు తమలో ఉన్న నైపుణ్యాలను బయటకుతీసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందన్నారు. ఫర్ఫామెన్స్, స్కిల్స్ వారికి భవిష్యత్తులో ఒక భాగం అవుతాయనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇలాంటి ఈవెంట్స్ చేస్తున్నామని పేర్కొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు కళల పట్ల అభిరుచిని కలిగి ఉండాలి

**- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని శ్రీ పట్టాభిరామాంజనేయ స్వామి దేవాలయంలో కందుల కూచిపూడి నాట్యాలయం నాట్యాలయా నిర్వాహకులు మాస్టర్ రాజు అధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నాట్యం, చిత్రలేఖనం, సాహిత్యం వంటి కళల పట్ల అభిరుచిని కలిగి ఉన్నప్పుడు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ అద్యక్షులు రంగారాయ ప్రసాద్, కార్పొరేటర్లు చిట్లా దివాకర్, శ్రీనివాస్ యాదవ్, సురేష్, రవికిరణ్, నాయకులు సాంబ శివారెడ్డి, మురళీ యాదవ్, అర్పిత, టీ. తేజోవతి, రఘు, ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సర్గారి కృష్ణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అధ్వర్యంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సర్గారి కృష్ణరెడ్డి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి కృష్ణరెడ్డి కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మద్దికుంట శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘము ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



కాచిగూడ, జనవరి 8(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరుకాపు కాచిగూడ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్, మున్నూరుకాపుమహాసభ తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా సంక్రాతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గులపోటీకి అధిక సంఖ్యలో మున్నూరుకాపు మహిళలు పోటీలో పాల్గొనడానికి ఉత్సాహం చూపించారు. ఈ ముగ్గుల పోటీలో అమీర్ శెట్టి మానస ప్రథమబహుమతి, చలమల మమత రెండవబహుమతి , సంజన తృతీయబహుమతి గా ప్రకటించి బహుమతి మరియూ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం లో విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ చైర్మన్ మ్యాదం వెంకట్రావు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీకి అత్యధికంగా మహిళలు పాల్గొన్నందుకు చాలా సంతోషకరంగా ఉన్నది ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు అందరము కలిసికట్టుగా జరుపకోవాలన్నారు.

మహాసభ అధ్యక్షులు మరియు ట్రస్ట్ మెంబెర్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాచిగూడ మున్నూరుకాపు మహాసభ 1935 ఏర్పడింది. నేను 2014 నుండి మహాసభ అధ్యక్షులు గా కొనసాగుతున్నాను మరియు ట్రస్ట్ బోర్డు మెంబెర్ గా ఉన్నాను. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని సంఘము బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మరియూ మహాసభ అధ్యక్షులు ఈ సంక్రాతి ముగ్గుల పోటీ సందర్భంలో కాచిగూడ మహాసభ లో మొట్ట మొదటి అధ్యక్షురాలు చామకూర సుజాత, గౌరవ అధ్యక్షురాలుగా నందిగామ అన్నపూర్ణ , వైస్ ప్రెసిడెంట్ జగడం సృజన, రాష్ట్ర కార్యదర్శి మున్నూరు స్రవంతి గా ప్రకటించడం శుభదాయకం అని అన్నారు. చామకూర సుజాత మాట్లాడుతూ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు ట్రస్ట్ చైర్మన్ మరియూ మహాసభ అధ్యక్షులకు ప్రతేక ధన్యవాదములు తెలుపుతూ మున్నూరుకాపు మహిళలకు ఎల్లవేళలా సేవా కార్యక్రమాలను చేపడుతూ ముందుకు తీసుకుపోతాను అని తెలిపారు. మొదటిబహుమతి గ్రహీత అమీర్ శెట్టి మానస మాట్లాడుతూ ఈ సంక్రాతి ముగ్గులపోటీలో బహుమతి అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహాసభ కార్యవర్గ నాయకులు నగేష్, చేగురి వెంకటేశ్వర్ రావు పటేల్ , చెల్మెల ప్రదీప్, ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 9 జనవరి, 2024



## బాచుపల్లి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ & కార్పొరేటర్లు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా పదివి భాద్యతలు చేపట్టిన జె. ఉపేందర్ రావు ని నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## అక్రమ నిర్మాణాలను కుల్చివెయ్యాలి: ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మేడ్చల్ జిల్లా కాలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ కి జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత నెల కొన్ని అక్రమ నిర్మాణాలు కూల్చివేశారని, కానీ అవి కొన్ని సర్వే నంబర్లో కొన్నిటిని మాత్రమే కూల్చివేసి మిగతావి అలాగే ఉంచారని తెలిపారు. అదే విదంగా సర్వే నెంబర్ 329 లో వెలిసిన ఒక్క అక్రమ నిర్మాణం కూడా కూల్చకపోవడం అధికారులపై అనుమానాలకు దారితీస్తుందని, అన్ని సర్వే నంబర్లలో వెలిసిన అన్ని నిర్మాణాలను ఎటువంటి పక్షపాతం లేకుండా వెంటనే కూల్చివేయ్యాలని కోరారు, ఇంకా ఆలస్యం చేస్తే మరింతమంది ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సర్వే నెంబర్ 307 మిథిలా నగర్లో కొత్తగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కానీ మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని తెలిపారు. సర్వే నెంబర్ 12 ను సర్వే నంబర్ 445 గా చూపి గతంలో రెవెన్యూ అధికారులు పాతిన బోర్డును తొలగించారని, ఈ విషయం పై ఆర్ డి ఓ, ఎమ్ ఆర్ ఓ చెప్పినప్పటికీ చర్యలు శూన్యమని అన్నారు. గాజులరామరం వొక్షిత్ ఎనక్లేవ్ లోప్రైవేట్ భూమికి అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేపించి అమ్మడం దారుణమని అట్టి అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. బంధం చెరువు, కొత్త చెరువు, పరికి చెరువు కూడా అన్యాక్రాంతం అవుతుందని అన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాలను అపి ప్రజల కోసం వినియోగించాలని దాని కోసం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడ వద్దని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్ పాల్గొన్నారు.



## వైష్ణవ సేవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : శ్రీ వైష్ణవ సేవా సంఘం, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వాసులు ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ కలిసి ఆవిష్కరించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం, భవనాన్ని నిర్మించుకోవడానికి స్థలాన్ని కేటాయింప చేయమని, సంఘ సభ్యులు ప్రతాప్‌ని కోరగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, స్థల కేటాయింపుకు కృషి చేస్తానన్నారు ప్రతాప్ అన్నారు. అనంతరం కరోనా సమయంలో, శ్రీ వైష్ణవ సేవా సంఘం తరపున నిత్యవసర వస్తువులను పేద బ్రాహ్మణులకు, అందించినందుకు సంఘం వారిని ప్రతాప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షులు తిరుమల విష్ణు శేనాచార్యులు, సంయుక్త కార్యదర్శి తిరుమల మధుసూదనాచార్యులు కృష్ణ చైతన్య రామానుజాచార్యులు, గోపాలచార్యులు, ప్రభాకర్ శర్మ, రఘునాథ చార్యులు, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి జనవరి 08 వాయిస్ టుడే ప్రతినిధి: ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడు తూ..గోపినగర్,నెహ్రూనగర్లలో మరిన్ని అభివృద్ధి పనులను చేప డుతామని,ఈ డ్రైనేజీ పైప్ లైన్ వేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుందని తెలి పారు.అలాగే డ్రైనేజీ పైప్లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు నిర్మాణం చేప ట్టాలని, స్థానిక ప్రజలు కోరినట్లుగా పడిపోయిన పాత ఇనుప స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను కార్పొరేటర్ ఆదే శించారు.ప్రజల ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధి త అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,డివిజన్ అధ్యక్షు లు రాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,పద్మరావు,రవీందర్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మ హేందర్ సింగ్, దస్తగిర్, సుభాష్ రాథో డ్, ఫక్రుద్దీన్, లడ్డు, తుకారాం, నవీన్, రజాక్, రియాజ్, ఖాజా, ఎజాస్, రవి, ఉమా,మహిళలు దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# గురుమూర్తి నగర్ మరుగుదొడ్ల స్థలంలో బస్తి దవాఖాన ఏర్పాటు చెయ్యాలి

### - సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 8) : 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ లో బస్తి ఏర్పాటు చేసినప్పుడు బస్తి ప్రజల అవసరం కోసం ఆనాడు గ్రామ నిధుల నుండి మరుగుదొడ్లు ఏర్పాటు చేసారని కానీ కాలక్రమేణా ఆ మరుగుదొడ్లు నిరూపయోగంలో ఉండటం వల్ల స్థానిక నాయకులు ఆ స్థలాన్ని కబ్జా చెయ్యడం అన్యాయమని, అధికారులు కూడా ఎలా పట్టాలు జారీ చేసారని, వెంటనే ఆ పట్టాలను వెనక్కి తీసుకొని మరుగుదొడ్ల స్థలాలను కాపాడాలని నేడు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్యాతిథులుగా రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం ఉన్న ప్రభుత్వ భూములన్నీ నాయకులు కబ్జాలు చేసారని, ప్రజలకు ఉపయోగపడకుండా కొంతమందికే ఉపయోగపడిందని అన్నారు, కాని మరుగుదొడ్లను కూడా కబ్జాచేయడం దారుణమని వెంటనే బస్తీకి మంజూరు అయ్యిన 18 లక్షలను మరుగుదొడ్లను తొలగించి బస్తి దవాఖానను నిర్మించాలను డిమాండ్ చేశారు. బస్తి దవాఖాన నిర్మించేంత వరకు బస్తి ప్రజలతో కలిసి సీపీఐ పోరాటం కొనసాగిస్తదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాములు, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, సీపీఐ కార్యదర్శి యాకుబ్, యాదయ్య, ఖాదర్, ఇమామ్, కాంగ్రెస్ నాయకులు శివ, ఉస్మాన్, స్థానికుల బాబా, రాంనర్సయ్య, అర్జున్, బాలరాజ్, ప్రకాష్, బాబా, అఫ్సర్, ఆరిఫ్, వెంకటేష్, సోహైల్, ఫయాజ్ చందు, మనోజ్ పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ విధానం తొలగించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### రైల్వే కార్మిక సంఘాలు



సికింద్రాబాద్, జనవరి 8 వాయిస్ (టుడే ప్రతినిధి): కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈరోజు సికింద్రాబాద్ లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే మాజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే మాజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్ రావు మాట్లాడుతూ 2003 లో ఎన్డిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వాజపేయి నూతన పెన్షన్ విధానాన్ని తీసుకోచ్చిన్నప్పుడు అన్ని కార్మిక సంఘాలు నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాయని అన్నారు. అప్పుడు వాజపేయి నూతన పెన్షన్ విధానం వల్ల పెన్షన్ ఎక్కువ వస్తుందని చెప్పడంతో మేము కూడా నమ్మడం జరిగిందని అన్నారు. ఈ మద్యే ఒక ఉద్యోగి పదవి విరమణ చేస్తే కేవలం మూడు వేల రూపాయల పెన్షన్ వచ్చిందని అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోతే రానున్న లోక్ సభ ఎన్నికల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రైల్వే ఎంప్లాయిస్ సంఘాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమకారుల కు తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులుగా గుర్తింపు పత్రాలను ఇవ్వాలి

### విద్యార్థి ఉద్యమనాయకులు



సికింద్రాబాద్, జనవరి 08(వాయిస్ టుడే ప్రతినిధి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన విద్యార్థి ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం హర్షణీయమని విద్యార్థి ఉద్యమకారులు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాల్లో తెలంగాణ పునర్నిర్మాణం – నూతన ప్రభుత్వం అనే అంశంపై విద్యార్థి ఉదయమా నాయకుడు కంచర్ల భద్రి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వంద రోజుల్లో ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, 250 గజాల ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమకారులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నమోదు చేసిన అన్ని కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి అమరుల స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థి ఉద్యమకాదులను తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులుగా గుర్తింపు పత్రాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాలలో ఒక బోధనాంశంగా చేర్చాలని అన్నారు. వివిధ వృత్తి, ఉపాధి మార్గాలను ఎంచుకునే విద్యార్థి ఉద్యమకారులకు వంద శాతం సబ్సిడీతో ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించేలా చూడాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిడమర్తి రవి, కోట శ్రీనివాస్ గౌడ్, సంగమేశ్వర్, కందుల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, నంద్రు నర్సింహారావు, డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, శెట్టి తదితరులు హాజరయ్యారు.



## సమస్యలను వెంటనే పరిష్కరించాలి


### ఆర్ట్స్ కళాశాల ముందు ఎబివిపి ధర్నా

సికింద్రాబాద్, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు గత కొన్ని నెలలుగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఎబీవిపి నాయకులు మండిపడ్డారు. సమస్యలని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులతో కలిసి ఎబివిపి నాయకులు ధర్నా చేపట్టారు. ధర్నా వద్దకు వచ్చిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కు సమస్యలపై వినతిపత్రం అందించారు. వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ఎబివిపి నాయకులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి పది నెలల మెస్ బిల్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనన్నారు. క్యాంపస్ లో నడిపే బస్సులను విద్యార్థినుల క్లాస్ టైమ్ కి అనుగుణంగా ఏర్పాటు చేయాలన్నారు. నాణ్యమైన భోజనం అందించి, వారానికి ఒక రోజు విద్యార్థుల హాస్టల్స్ ను అధికారులు ఇన్స్పెక్షన్ చేయాలన్నారు.ఆర్ట్స్ కాలేజ్ నుండి సెంటినరీ హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్స్ , సీసీటీవీ లని ఏర్పరిచి రక్షణగా ఒక సెక్యూరిటీ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు సాయి కుమార్, దృహన్,విష్ణు,హరి, శ్రీనివాస్,తరుణ్, వినీత్, సాయినాథ్,శివ, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని బషీర్బాగ్ లా కాలేజ్ లో క్రీడా పోటీలు

సికింద్రాబాద్, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి): స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ లా కాలేజ్ క్రీడా పోటీల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ గ్రేటర్ భాగ్యనగర్ సంఘటన కార్యదర్శి ఆర్ విష్ణువర్ధన్, ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వి తేజ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీర్బాగ్ లా కళాశాల ఎంతోమంది మేధావులను తయారు చేసే గొప్ప కళాశాలని ఈ కళాశాలలో చదివే మనందరం సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని విద్యార్థులు దేశం పట్ల సమాజం పట్ల ఆలోచించాలని విద్యార్థులు విద్యతోపాటు క్రీడ నైపుణ్యాన్ని కూడా పెంచుకోవాలని అదే విధంగా స్వామి వివేకానంద చూపిన బాటలో నడుస్తూ పేదలకు న్యాయ సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విక్రమాదిత్య ,బషీర్బాగ్ లా కాలేజ్ ఏబీవీపీ ప్రెసిడెంట్ రోహిత్ , సెక్రెటరీ శివ , లక్ష్మీ ప్రసన్న , భువన, ప్రశాంత్, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ స్థలాల్లో కబ్జా చేసే వారిపై చర్యలు ఉంటాయి

జూబ్లీహిల్స్ జనవరి 8 (వాయిస్ టుడే) బోరబండ సైడ్ శ్రీ పిజెఆర్ గ్రౌండ్ సమీపంలోని గతంలో కోర్ట్ కేస్ ఉన్న భూమిపై కొందరు కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలియజేశారు..నిర్మాణం చేసే వారికి ప్రభుత్వం తరఫునుండి నోటీసు అందజేసి గోడలకు కూడా నోటీస్ అటాచ్ చేయడం జరిగింది.

## ఉర్సు ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జంపన్న ప్రతాప్

కంటోన్మెంట్, జనవరి 8 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయిన్పల్లి లోని ప్రధాన కూడలి సమీపంలో ఉన్న, దర్గా 124వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మైనార్టీ నాయకులు ఇమ్రాన్ హుస్సేన్, మున్ను ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు, ముఖ్య అతిథిగా మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం, ముఖ్య అతిథులను ఇమ్రాన్ హుస్సేన్, మున్ను మరియు కమిటీ సభ్యులు పూల మాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ హుస్సేన్, మును, కమిటీ సభ్యులతో పాటు ముస్లిం మత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



డబుల్ లోల్లి

# తప్పిదం ఎవ్వరిది? పాలకులదా?.. అధికారులదా?

## అటు పాత పట్టా దారులు.. ఇటు కోత్త పట్టా దారులు.. న్యాయం ఎవరికి జరిగేను..

### తమకు న్యాయం చెయాలంటు రిలే నిరాహార దీక్షకు పూనుకున్న కోత్త పట్టా దారులు




మేడిపల్లి, జనవరి 08 (వాయిస్ టుడే) : మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం పర్వతాపూర్ డబుల్ ఇండ్ల లోల్లి ఇప్పటికి కోలిక్కి రాలేదు. మాదంటె మాదే అంటూ ఇరువర్గాల వారు కాలుదువ్వుతునె ఉన్నారు.. గతంలో ఇక్కడ కోందరికి ప్రభుత్వం 60 గజాలుగా పట్టాలు ఇచ్చింది, అందులో ఇక్కడ డబుల్ బెడ్ రూములు నిర్మించి మీకే ఇస్తామని చెప్పడంతో ఓప్పుకున్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం డిప్ పద్దతి ద్వారా అర్హులను నిర్ణయించి కోందరికి పట్టాలు ఇచ్చారు. కాని గతం లో నిర్మాణం కోసం తమ పట్టాలు ఇచ్చిన వారికి అందులో కోందరికె బెడ్ రూములు వచ్చాయని. దింతో బాదితులు తమకు కాకుండా వేరే వాల్లాకు ఎలా ఇస్తారంటూ అక్కడ నిర్మించి ఉన్న డబుల్ ఇండ్లను స్వాదీనం చేసుకుని నివసిస్తున్నారు. ఐతే కోత్తగా పట్టాలు వచ్చిన వాళ్ళు తమకు డబుల్ ఇండ్లు వచ్చాయని అక్కడకు వెళ్ళి చూస్తె వారికి అలార్డ్ చేసిన ఇండ్లలో వేరెవాళ్ళు ఉండటంతో వారిరువురి మద్యా కోన్ని రోజులుగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఎన్నికలు రావడం, కోత్త ప్రభుత్వం రావడంతో కోత్త పట్టా దారులు తామె నిజమైన అర్హులమని, తమకు న్యాయం చెయాలని, తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తమకు స్వాదీనం చెయాలని సోమవారం మేడిపల్లి తహసీల్దర్ ఆఫీసు ముందదు రిలె నిరహారదీక్షకు పూనుకున్నారు. బాదితులు మాట్లాడుతు తమకు ఎవిదమైన ఇండ్లు లేవని ,కిరాయిలు కట్టుకోలేక పోతున్నామని అధికారులు ,నాయకులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



పట్టాదారులు నిరహారదీక్ష చేస్తున్నారని, ఈ సమస్య గురించి ఇప్పటికే పై అదికారులకు తెలియజెసానని, ఇంతలో ఎన్నికల కోడ్,రావడం తరువాత ప్రజాపాలన కార్యక్రమాల వల్ల బిజిగా ఉన్నామని ఇప్పుడు మరల సమస్యను పై అదికారుల దృష్టికి తీసుకు వెలతానని వారి ఆధేశాలమేరకు ఎ నిర్ణయం తీసుకుంటె అది అమలు చెస్తామని మేడిపల్లి తహసీల్దార్ హాసీన అన్నారు.



## ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తన వంతు కర్తవ్యం

### చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్లో 52 లక్షల వ్యయం తో శ్రీనగర్ కాలనీలో నూతన సిసి రోడ్లు పనులు ప్రారంభం కావడంతో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బండాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లొ బస్తీలలో కాలనీలలో ప్రణాళిక బద్దంగా నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నామని అన్నారు. జిహెచ్ఎంసి ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నానని ఆమె తెలిపారు. జరిగిన ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరిగిన సీసీ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నందుకు శ్రీ నగర్ కాలనీ ప్రజలు కార్పొరేటర్ గీత ప్రవీణ్ ని అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఆర్ఐ టీమ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఫుల్ మారథాన్




ఘట్కేసర్, జనవరి 08 (వాయిస్ టుడే) : మేడిపల్లి అర్ఐ టీమ్ కోచ్ ప్రభాకర్ అధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఫుల్ మారథాన్ 42.195 కిమి నిర్వహించారు.ఆదివారం ఘట్కేసర్ సర్వీస్ రోడ్డు నుండి హయత్ నగర్ వరకు ఈ మారథాన్ నిర్వహించారు. ఈ మారథాన్ ను ఘట్కేసర్ డిఐ వెంకటేశ్వర్లు ఉదయం ప్రారంభించారు.సుమారు 35 మంది సభ్యులు ఈ మారథాన్ లో పాల్గొన్నారు.ఇందులో రవీందర్ నాయక్ 3 గంటల 50 నిమిషాల్లో పూర్తి చేసి మొదటి స్థానం,మల్లేష్ 4 గంటల 05 నిమిషాల్లో పూర్తిచేసి రెండవ స్థానం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇంటలిజెన్స్ విభాగం లో పనిచేస్తున్న దుబ్బ కిషన్ 4గ%శీ%,22 నిమిషాల లో పూర్తి చేసి మూడవ స్థానం దక్కించుకోగా. మిగిలిన సభ్యులు కూడా తమ ఫుల్ మారథాన్ ను పూర్తి చేశారు.ఫుల్ మారథాన్ పూర్తి చేసిన పరుగుపందెంలో రాచకొండ సిపి కార్యాలయంలో పనిచేస్తున్న మరో ఇన్స్పెక్టర్ మగ్బుల్ జాని కూడా ఉన్నారు. మొదటి, రెండవ, మూడవ స్థానంలో వచ్చినటువంటి సభ్యులకు ఘట్కేసర్ ఎస్సై రాములు నాయక్ యొక్క ఆధ్వర్యంలో బహుమతులు ఫీల్డ్,సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. మారథాన్ లో పాల్గొన్న సభ్యులందరికీ సర్టిఫికెట్స్ అందించారు. మొదటిసారిగా నిర్వహించిన ఈ ఫుల్ మారథాన్ ప్రతి సంవత్సరం యధావిధిగా కొనసాగిస్తామని నిర్వాహకుడు ప్రభాకర్ తెలిపారు.



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులకు సంబందించిన ఫైల్స్ మీద సంతకం చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులదే యస్.యస్.ఐ.యమ్ 2024 ఛాంపియన్ షిప్




కరీంనగర్, జనవరి 08 (వాయిస్ టుడే): హైదరాబాద్ లో శివ శివాని ఇనిస్టుస్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన స్టేట్ లెవెల్ మేనేజ్ మెంట్ మీట్ సమన్వయ్ 2024లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను స్థానిక అల్ఫోర్ మహిళా డిగ్రీ మరియు పి.జి. కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతవారం 5వ, 6వ తేదీల్లో రెండురోజుల పాటు వివిధ అంతాలలో జరిగిన పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అడ్వెంచర్స్, బిజినెస్ క్విజ్, ర్యాపిడ్ ఫైర్ తదితర అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ చాంఫియన్షిప్ తో పాటు క్యాష్ ప్రైజ్ గెలుచుకొన్నారని తెలిపారు. చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ భోదన ఉంటుందని, మేనేజ్ మెంట్ ఫెస్ట వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలులలో పాటు సమస్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. ఈ వేడుకలలో హీలియం బెలూన్ ను గాలిలో ఎగురవేసి కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, డా.బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, మెనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు జి.శ్రీనివాస్, యు.స్వప్న, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



## రుద్ర యూత్ అసోసియేషన్ “రక్తదాన శిబిరం”

### అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న .. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్

బోడుప్పల్, జనవరి 08 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్తదుర్గమ్మ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని నిత్యం ఎంతోమంది ప్రమాదాలకు గురైనప్పుడు రక్తం దొరకక చాలామంది మరణిస్తున్నారని అలాంటి వారికి రక్తదానం చేసి ప్రాణదానం చేయవచ్చుని,ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులను కొత్తదుర్గమ్మ అభినందించారు.ఈ కార్యక్రమంలలో రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు నారాపోగు వినయ్ కుమార్, పాటిమట్ల మహేష్ గౌడ్, బొక్క రవీందర్ రెడ్డి, పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి,దినేష్,ప్రవీణ్ ,మనీష్, వరుణ్, బంటి,చరన్,యశ్వంత్,జానకి, శ్రీదేవి,మేఘన,లావణ్య,స్వాతి,గీత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 55ని రద్దుచేసి అగ్రికల్చర్ యూనివర్సిటీని కాపాడాలి

### ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ జీవన్

### పరిపాలన భవనం ముందు ఏబీవీపీ విద్యార్థులు ధర్నా

సికింద్రాబాద్, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో ఉన్న రైతన్నల కోసం ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు 35సంవత్సరాలు గా రాత్రి పగలు కష్టపడి పరిశోధనలు చేసి ఎన్.జి.రంగా అగ్రికల్చర్, ఆర్టికల్చర్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తే యూనివర్సిటీ భూమిని నూతన హైకోర్టుకు 100 ఎకరాలు కేటాయింపు పేరుతో ప్రభుత్వం ఒక జీవో ఇచ్చి విశ్వవిద్యాలయాన్ని అన్యాక్రాంతం చేయాలని చూస్తుందనీ. ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయాలని ఏబీవీపీ విద్యార్థులు సోమవారం రోజు ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయకపోతే రానున్న రోజులలో ఒక్క విశ్వవిద్యాలయ సమస్య తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉదృతం చేస్తామని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని, సీఎం రేవంత్ రెడ్డి ఇల్లుని ముట్టడించి అయినా జీవో ను రద్దు చేసేవరకు ఊరుకోబోమని అన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధికారులకు అందించేందుకు కృషిచేస్తాం

### మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

### సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమావేశం

కూకట్పల్లి, జనవరి 8(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి ని శేరి సతీష్ రెడ్డి శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. నిరుపేదల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కూకట్ పల్లి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు కొమ్మిశెట్టి దినేష్, నాయకులు అరవింద్ రెడ్డి, కృష్ణ , రాజేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి. రాజు, కృష్ణ ,నహీం, అల్లావుద్దీన్, మహిళా నాయకులు పొన్నం రజిత, నాగమణి, సంధ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణ హనీ ఉంది: వేముల యాదయ్య..

### బోరబండ కాంగ్రెస్ నాయకుడిపై దాడి



జూబ్లీహిల్స్ జనవరి 8 (వాయిస్ టుడే) బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల యాదయ్య పైన గుర్తు తెలియని వ్యక్తులు దాడి కి పాల్పడ్డారు. తీవ్ర గాయాలు పాలై లీలా ఆస్పత్రిలో అడ్మిట్ అయిన వేముల యాదయ్య మాట్లాడుతూ స్థానికంగా ఎమ్మెల్యే అనుచరులు నాపై గతంలో కూడా దాడి చేశారు ఇప్పుడు కూడా దాడి చేస్తున్నారంటూ వాపోయారు అలాగే నేను కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేస్తున్నాను అంటూ నాపై పగతో ఎమ్మెల్యే అనుచరులు ఈ విధంగా ప్రతిసారి దాడికి పాల్పడుతున్నారని ప్రాణహాని కూడా ఉందంటూ తెలిపారు. గతంలో నాపై రెండవసారి దాడి చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని వేముల యాదయ్య తెలిపారు నాపై నా కుటుంబ సభ్యులు తప్పులు ప్రచారాలు చేస్తున్నారని కుటుంబ గొడవలని తెలపడం జరుగుతుంది.బోరబండ పోలీస్ స్టేషన్లో తనపై దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న బోరబండ పోలీసులు.

## కష్టపడి చదివి పదవ తరగతిలో 10 జిపిఏ సాధించాలి

### సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



సైదాపూర్ (వాయిస్ టుడే) విద్యార్థులు కష్టపడి చదువు పదవ తరగతిలో 10 జీపీఏ సాధించాలని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. పదవ తరగతి జీవితానికి మొదటి మెట్టు అని విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. గత 16 సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మెటీరియల్ ఇస్తున్నానని గత సంవత్సరం ఈ మెటీరియల్ చదివి ఇద్దరు విద్యార్థులు ఇంగ్లీషులో 10 జీపీఏ సాధించారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ ఇష్టంతో చదివితే ఉన్నత స్థితికి చేరుతారని అన్నారు. స్టడీ మెటీరియల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టడీ మెటీరియల్ అందజేసిన హన్మండ్ల భాస్కర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్ గూడూరి రవీందర్ రెడ్డి శాంత కుమార్ సింగ్ గోదారి సమ్మయ్య కోట సమ్మయ్య భక్తురాజ్ కుమార్ పోగుల విజయకుమార్ గుడెల్లి అంబిక చిగుర్ల రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు

### మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 08: రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి మండలం స్తంభం పల్లి లో అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు గ్రామంలో పంపిణీ చేయగామంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు. గ్రామం లో భక్తి శ్రద్ధలతో ఊరేగింపు గా శ్రీరాములవారి అక్షింతలను ఉత్సవ విగ్రహాలతో ఇంటింటికి గడపగడపకు వెల్లి పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులు పట్టుకొని కొబ్బరికాయలు కొడుతూ ఆ శ్రీరామచంద్ర ప్రభు అక్షింతలు తీసుకొని సంతోషాన్ని వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అక్కనపల్లి జ్యోతి కరుణాకర్, ఎంపీటీసీ అక్కనపల్లి ఉపేందర్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి,బొంగాని అశోక్ గౌడ్, బీరవెల్లి వెంకటేశ్వరరావు, సాయి బాబా సేవకుడు బొడ్డు దేవదాసు రాచర్ల రాజేశం, చిలుముల రమేష్,బొంగాని పర్శరం ,పులి శేఖర్ గౌడ్, బొంగాని శ్రావణ్ గౌడ్, ల్యాగాల మనోజ్ గ్రామం లోని అన్ని కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు , పిల్లలు, పెద్దలు, మరియు మహిళలుపాల్గొన్నారు



## ప్రజావాణి కార్యక్రమానికి 184 ఫిర్యాదులు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 08 (వాయిస్ టుడే): జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహంచిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 184 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పితి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 184 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేష్, కలెక్టరేట్ ఎఓ సుధాకర్ వివిద శాఖల అధికారులు పాల్గోన్నారు.



## ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారం తో ఉచిత నేత్ర వైద్య శిభిరం

జగిత్యాల జిల్లా బ్యూరో (జనవరి 08,24)వాయిస్ టుడే :స్థానిక యస్ యచ్ గార్డెన్ లో ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారం తో ఉచిత నేత్ర వైద్య శిభిరం ఏర్పాటు చేసినారు.ఈ శిభిరం ను సంగనబట్ల దినేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో 300 వందల మంది వరకు కంటి పరీక్షలు చేపించు కోవడానికి ధర్మపురి,చుట్టుపక్కల గ్రామాల వారు హాజరైనారు.ఇందులో 80 మందిని మోతే బిందు కంటి పొరలు వున్న వారిగా రేకుర్థి డాక్టర్లు గుర్తించారు. వీరిలో 32 మందిని ఉచిత బస్సు సౌకర్యం తో ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి రెకుర్తి కి పంపించారు.వారికి రేపు ఆపరేషన్ చేసి 10 తారీకు బుధవారం రోజు ధర్మపురికి చేరుస్తారు.మిగతా వారిలో 30 మందిని అదే రోజు ఆపరేషన్ కు పంపిస్తారు.ఇంకా మిగిలిన వారిని రెకుర్థి డాక్టర్లు టైం ఇచ్చిన ప్రకారము వారిని కూడా పంపించి ఆపరేషన్ చేపిస్తారు.ధర్మపురి క్లబ్ పక్షాన ఇప్పటివరకు 600 వందల పై చిలుకు మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేపిన్చినారు. ఈ యొక్క కార్యక్రమం లో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి సభ్యులు కార్యవర్గం పాల్గొన్నారు.

## శివుని దేవుని పేరుతో ప్రజా పాలన దరఖాస్తు చేసిన ఏనుగు వెంకట సురేందర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్



భీమదేవరపల్లి వాయిస్ టుడే జనవరి 08 : భీమదేవరపల్లి మండల కేంద్రం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచునూరి కరుణాకర్ మాట్లాడుతూ మండలంలోని ముత్తారం గ్రామం లో శివుని పేరు చెప్పి ప్రజాపాలన దరఖాస్తు చేసిన ఏనుగు వెంకట సురేందర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిఎడల తన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాము. శివుని గుడి తన సొంతమా రెడ్డి దొరల శివాలయం వారి సొంతమా వెంటనే హనుమకొండ జిల్లా కలెక్టర్ గారు వారు పైన తగిన చర్య తీసుకుని చట్టరితేగా అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కొన్ని రాజకీయాలు ప్రయోజనాల కోసం ఇష్టం వచ్చినట్లు పరిపాలన చేస్తున్నారు దొర రెడ్డి లా పరిపాలన లేకపోవడంతో రెడ్డిలుజీర్ణించుకోలేకపోతున్నారు వారు పైన వెంటనే ప్రభుత్వం స్పందించి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదురాల శివకుమార్ నదునూరు జయకృష్ణ దండ పెల్లి కమలాకర్ కనకం శ్రీధర్ వేల్పుల వెంకటేష్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర**

**జాతరను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనవరి 08 (వాయిస్ టుడే): జిల్లాలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర కొరకు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జిల్లాలో 16 చోట్ల సమక్క సారలమ్మ జాతర జరగనుందని, అందులో రేకుర్తి, కేశవపట్నం మరియు హుజురాబాద్ లలో పెద్దఎత్తున జాతర జరుగుతుందని పేర్కొన్నారు. జాతర కొరకు చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలను రూపొందించుకొని ముందస్తుగానే పనులను ప్రారంభించాలని తెలిపారు. జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచినీరు, టాయిలెట్, సానిటేషన్ మొదలగు అన్ని ఏర్పాట్లను చేపట్టాలని, క్యూలైన్ కొరకు బారికేడిగ్ ఏర్పాటు చేయాలని, జాతర సమయంలో కెనాల్ లో స్నానాల కొరకు నీటిని విడుదల చేయాలని, గజఈతగాల్లను నియమించాలని, జాతర మొదలుకొని ముగిసే వరకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫర ఉండేలా చూడాలని, 108 వాహనాలు, మందులు, డాక్టర్లతో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులందరు వారి శాఖా పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను చేసి జాతరను విజయవంతం చేయడంలో సమన్వయంతో సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ,కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా ఎక్సైజ్ అబ్కారి శాఖ అధికారి శ్రీనివాసరావు,మిషన్ భగీరథ సిఈ అమరేందర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ రామ్ కుమార్, అగ్నిమాపకశాఖ అధికారి వెంకన్న, జిల్లా వైద్యాధికారి లతితాదేవి, ఎండోమెంట్ శాఖ అధికారులు, వివిద శాఖల అధికారులు, పాలకసభ్యులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు

### మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు

రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి మండల కేంద్రం లో అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు గ్రామంలో పంపిణీ చేయగామంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు. గ్రామం లో భక్తి శ్రద్ధలతో ఊరేగింపు గా శ్రీరాములవారి అక్షింతలను ఉత్సవ విగ్రహాలతో ఇంటింటికి గడపగడపకు వెల్లి పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులు పట్టుకొని కొబ్బరికాయలు కొడుతూ ఆ శ్రీరామచంద్ర ప్రభు అక్షింతలు తీసుకొని సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి లతాశ్రీ శంకర్, ఉప సర్పంచ్ పిట్టల మొహన్ లతోపాటు వార్డు సభ్యులు గ్రామస్తులు, రామాలయ, శివాలయ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతల పూజ పంపిణీలో పాల్గొన్న అప్పాల శ్రీనివాస్

కరీంనగర్ జనవరి 08(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణం విద్యానగర్లోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అయోధ్య రామయ్య అక్షింతల పూజ, పంపిణీ కార్యక్రమంలో వెస్ట్ జోన్ బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడు అప్పాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం నాటి కర సేవలో పాల్గొనక పోయిన నేడు శ్రీ అయోధ్య రామయ్య అక్షింతల పూజ, ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవాన్ని ప్రతి ఒక్క హిందువు పండుగల జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

### ఉత్తమ ఫలితాలు సాధించింది,జిల్లా ని రాష్ట్రం లోనే అగ్రగామిగా నిలపాలి టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా జనవరి 8 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్ ) ఉపాధ్యాయ సంఘ డైరీ ని సోమవారంవేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి లో ఉపాధ్యాయులే కీలకం అని,రాబోయే రోజులలో ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలు సాధించి ,రాష్ట్రం లోనే అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు .ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధి కొరకు కృత నిశ్చయం తో ప్రభుత్వం ఉన్నదని, ఉపాధ్యాయుల కి స్నేహ పూర్వకముగా ఉంటామని అన్నారు. విద్యార్థుల గైర్హాజర్ ని తగ్గించి ఫలితాలలో రాష్ట్రాన్ని అగ్రపథం లో నిలపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని విద్యార్థులలో ఉపాధ్యాయులు మార్పు తీసుకువచ్చి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్ రెడ్డి,దుమాల రమానాథ్ రెడ్డి, నాయకులు పూరెల్లి రవీందర్, పురం వాసుదేవరావు, మాల్లారపు పురుషోత్తం,విక్కుర్తి అంజయ్య, నూగూరి దేవేందర్,పార్వతి తిరుపతి, బూస రాజేందర్, రామచంద్రం, భాస్కర్,కదిరి శ్రీనివాస్, రాంబాబు, రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, జనవరి 8 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలో సెస్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రామతీర్థపు మాధవి రాజు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజ, సెస్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సెస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అధికారులు బాధ్యతతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..**

**పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత**

**సొంత ఆదాయ వనరులు పెంపోందించు కోవాలి**

**రోడ్డు ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలి**

**రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా: జనవరి. 8 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండంలో నివసించే ప్రజల జీవన విధానం సజావుగా సాగేందుకు కార్పొరేషన్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కార్పొరేషన్ విధి నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ అధికారులతో రామగుండం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో నివసించు ప్రజలకు పురపాలక శాఖ తరపున నిర్దేశిత సేవలు పకడ్బందీగా అందే విధంగా మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం పట్టణ అభివృద్ధి జరగాలని కలెక్టర్ తెలిపారు.

రామగుండం నగర పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని, రామగుండంలో అందుబాటులో ఉన్న 47 ఆటోలు, 12 ట్రాక్టర్లను వినియోగిస్తూ ప్రతి ఇంటి వద్ద నుంచి చెత్తను సేకరించాలని, పట్టణంలో ఎక్కువ ఎక్కడ నుంచి చెత్త వస్తుంది, వాణిజ్య ప్రదేశాలు, కళ్యాణమండపం, షాదీ ఖానా మొదలగు ప్రాంతాలను ఎంపిక చేసుకుని చెత్త నిర్వహణ ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన డంప్ సైట్ ఎంపిక చేసి, అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనావాసాల వద్దకు చెత్త సేకరించే వాహనాలు నిర్దేశిత సమయంలో తప్పని సరిగా వెళ్లాలని, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నగరంలో బయట చెత్త వేయకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రామగుండం నగర వ్యాప్తంగా రోడ్డు ఆక్రమణల వివరాలపై నివేదిక సమర్పించాలని, రోడ్లను ఆక్రమిస్తూ నూతన నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయ వనరులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో వంద శాతం ప్రాపర్టీ ట్యాక్స్, నల్లా ట్యాక్స్ వసూలు చేయాలని, నగర వ్యాప్తంగా ఉన్న నల్లా కనెక్షన్లు వాటి బిల్లులు రెగ్యులర్ గా వసూలు చేయాలని, నగర వ్యాప్తంగా అనధికార ప్రచార ఫ్లెక్సీలు గుర్తించాలని, నగరంలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల ద్వారా ప్రచార ఫ్లెక్సీలకు సంబంధించిన కార్పొరేషన్ కు పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రామగుండం నగర వ్యాప్తంగా ఉన్న ఇండ్లకు నీటి సరఫరా కనెక్షన్, వాటి బిల్లు వసూలు పై దృష్టి సారించాలని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంప్లెక్స్ ల రెంట్ సొమ్ము రెగ్యులర్ గా వసూలు చేయాలని, నల్లాల లీకేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.

రామగుండం కార్పొరేషన్ పనితీరుపై మున్సిపల్ కమిషనర్ ఎప్పటికప్పుడు రివ్యూ సమావేశాలు నిర్వహించాలని, లోపాలను గమనిస్తూ వాటిని సవరించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పై కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే తదుపరి సమావేశం వరకు రోడ్డు ఆక్రమణలు, ప్రాపర్టీ టాక్స్ వసూలు, ప్రచార ఫ్లెక్సీల నుంచి వచ్చే ఆదాయం, నీటి పన్ను, చెత్త నిర్వహణ వంటి అంశాలపై సంపూర్ణ నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్ రావు, తహసిల్దార్ కుమార స్వామి, మునిసిపల్ సంభందిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలలోనీ ప్రజల జీవనోపాధికి కుటీర , ఇతర పరిశ్రమలను ఏర్పాటు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సిరిసిల్ల 08, జనవరి 2024: ముంపు గ్రామాలలోనీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ముంపు ప్రాంతాలలో ప్రజల జీవనోపాధికి కుటీర , ఇతర పరిశ్రమల ను ఏర్పాటు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలనీ ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. ముంపు గ్రామాలలో ప్రజల. జీవనోపాధి నిమిత్తం పశు హాస్టల్ ల ను నిర్మించాలని చెప్పారు.

సోమవారం రాజన్న సిరిసిల్ల అభివృద్ధి పై సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రగతి , పెండింగ్ అంశాలు తదితర అంశాలను ప్రభుత్వ విప్ కు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.., కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో కొత్త ప్రభుత్వం కొలువుతీరిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు అరు గ్యారంటీ ల అమలుకు మున్సిపల్ వార్డులు,పల్లెల్లో ప్రజా పాలన కు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల మంది మహిళలు 0 టికెట్ తో ఉచిత ప్రయాణం చేశారనీ విప్ చెప్పారు. అరు గ్యారంటీ ల ను 100 రోజుల్లో అమలు చేస్తామని సిఎం ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారనీ.చెప్పారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం ను చక్కగా నిర్వహించారనీ చెప్పిన.... విప్ కలెక్టర్, DPO, మున్సిపల్ కమిషనర్ లకు నా ధన్యవాదాలు తెలిపారు.ప్రజా ప్రతినిదులు, ప్రభుత్వ అధికారుల సహకారం ప్రజా భాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధినీ మరింత ముందు కు తీసుకుకెళతామనిచెప్పారు.

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. –రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలన్నారు. తాలుతో రైతులు దిగుబడి తో పాటు విక్రయించిన సమయంలో కోత లలో ఆర్థికంగా నష్టోతున్నారనీ... పంట విత్తే సమయంలోనే నాణ్యమైన వరి వంగడాల ను రైతులకు అందుబాటులో ఉంచాలనన్నారు. ఫలితంగా తప్ప తాలు సమస్యలు లేకుండా ఉంటాయి. రైతులకు నష్టం వాటిల్లదన్నారు.ప్రతీ గ్రామంలో వరి ధాన్యం నిల్వలకు ఒక గోదాం ప్రతిపాదన తేవాలన్నారు.

ఎంతో ఖర్చును వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి నీ సరఫరా చేస్తున్న దానిని ప్రజలు త్రాగెందుకు ఇష్టపడడం లేదన్నారు. గ్రామాల్లో కళజాత లు, విడియో డాక్యుమెంటరీ ల సహాయంతో క్షేత్ర స్థాయిలో మిషన్ భగీరథ నీటి పై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని చెప్పారు.

జిల్లాలో మత్య మహిళా సహకార సొసైటీ లు చాలా తక్కువ ఉన్నాయని ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను మహిళలు పొందలేకపోతున్నారని తెలిపారు. వచ్చే సంక్రాంతి నుండి ఓ యజ్ఞం లా జిల్లాలో ముదిరాజులు, గంగపుత్రులలోని మహిళలను భాగస్వామ్యం చేసి ప్రతి గ్రామం నుండి ఒక మత్య సహకార మహిళా సొసైటీ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వ సూచించారు. జిల్లాలోని రుద్రంగి, వీర్నపల్లి, బండలింగంపల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి వీలుగా స్థలాలను గుర్తించాలన్నారు.

శ్వాస కోశ సమస్యలు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా జిల్లాలో నీ DRDO, అటవీ నర్సరీల్లో కోనో కార్పస్ మొక్కలను పెంచవద్దనీ చెప్పారు. ఇప్పటికే నాటిన మొక్కల స్థానంలో ప్రత్యామ్నాయ మొక్కలను నాటే విషయంను పరిశీలించాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు. ప్యాకేజీ – 9 పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ఆయకట్టుకు సాగునీరు అందించేలా చూడాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించారు.

మోత్కు రావు పేట – చందుర్తి రోడ్డు కు అటవీ అనుమతులు , సహా అన్ని ప్రతిబంధకాలు తొలగినందున వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ప్రభుత్వ సంబంధిత ఇంజనీర్లు ఆదేశించారు. మూల వాగు పై నిర్మిస్తున్న వేములవాడ –తిప్పాపూర్ వంతెనను వేగంగా పూర్తి చేయాలన్నారు. వీర్నపల్లి మండలం లో పోడు భూములకు పట్టా ఇచ్చిన కానీ బోర్లు వేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని దాని పైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరారు..

సనుగుల వట్టిమల్ల రోడ్డులో లాచ్చాం పేట తండాలో వర్షాకాలంలో రాకపోకలకు జీవనం ఏర్పడుతుందని వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి సరైన ప్రణాళిక వేయాలన్నారు. ఎర్ర చెరువు,పటేల్ చెరువు రిజర్వాయర్ గా మార్చి గ్రావిటీ ద్వారా గ్రావిటీ ద్వారా నీటి సరాఫరా పై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలన్నారు. రైతులకు మేలు జరగడం కోసం యాసంగి ఇచ్చే నీరు ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో విడుదల చేస్తాం దానికి బదులు జనవరి చివరి వారంలో విడుదలకు సన్నాహాలు చేయాలని అన్నారు.

వేములవాడ పట్టణంలోని మూలవాగు గుడి చెరువు లో మురికి నీరు చేరడానికి మురికి నీరు దారి మళ్లించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.. అలాగే ప్రతి వర్షాకాలం వేములవాడ పట్టణంలో బేడ బుడగ జంగాల కాలనీకి వరద నీరు వస్తుందని అలా రాకుండా అధికారులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. చందుర్తి–మోత్కురావుపేట్ ,మరిమడ్ల–మానాల రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. వేములవాడ పట్టణంలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అన్ని విధాలుగా అభివృధి చేసేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్, ప్రత్యేక ఉప కలెక్టర్ బి గంగయ్య, ZP సీఈఓ గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో చేయలేనిది నెలలో చేస్తానంటూ నిధులు లేని జీవోలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే): గత ఐదేళ్లుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చోద్యం చూస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థిగా ప్రకటన అయిన తర్వాత నిధులు తెచ్చానంటూ జీవోలు చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎద్దేవ చేశారు. ఈరోజు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రైవేట్ ఏజెన్సీ వాళ్ళు స్వచ్ఛందంగా పేద ప్రజలకు కుట్టు మిషన్లు బహుకరిస్తున్న సమయంలో తానే బహుకరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఉనికి చాటుకొని గత ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వ్యూహరచన పన్నారని కానీ గమనించిన ప్రజలు కర్రుగాల్చి వాత పెట్టారని, ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా అంతర్గతంగా దరఖాస్తు తీసుకొని దళిత బంధు ఇస్తామంటూ ఒక్కొక్క యూనిట్ని ఐదుగురు పంచుకోవాలంటు అగ్రిమెంట్లు రాయించి దళితులను మోసం చేసి నేడు మాత్రం దళిత బంధు సాంక్షన్ అయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పేద కుటుంబానికి కూడా ఇల్లు గాని 100 గజాల స్థలం గాని ఇప్పించలేని మాజీ ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ ఎన్నికల ముందు పేద ప్రజలతో పునాదులు వేయించి కనీసం వారికి లబ్ధిదారుల పత్రాలను సైతం చూపించని దౌర్భాగ్యుడు అని అన్నారు, రైతు పనిముట్లకు సంబంధించి ఐదు ఏళ్ళుగా గుర్తుకురాని రైతులు ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ కు ఒక నెల రోజుల ముందు చూపించడం ఐటెం రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని మరో మారు ప్రెస్ మీట్ లు పెట్టి తనను ఉద్దేశించి మాట్లాడితే ప్రజల చేతిలో మరో మారు గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, నియజకవర్గ నాయకులు, మండల నాయకులు,కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,మహిళ నాయకులు,యువజన కాంగ్రెస్, నాయకులు, NSUI నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









## ఇందూర్ ప్రైమరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

వాయిస్ టుడే బోధన్: పట్టణంలో రాకాసిపేట్ సోమవారం ఇందూరు ప్రైమరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపారు సంక్రాంతి పండుగ అనేది మూడు రోజుల పండుగ పల్లెటూరులో జరిగే ఈ సంబరాలు ఇందూరు ప్రైమరీ స్కూల్లో పిల్లలకు వేషధారణలో అలంకరించి సంక్రాంతి ముగ్గులు గంగిరెద్దుల బసవన్న సన్నాయిలతో ఇంటి ముందుకు రావడం భోగి పండ్లతో పిల్లలకు పోయడం పొలాలు వారి ధాన్యాలను పండించడం భోగి మంటలు పిల్లలకు తెలివైనటువంటివి పల్లెటూరి సంప్రదాయాలను కళ్ళు కట్టినట్టు చూపించడం ఇందూర్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ తెలుపడం జరిగింది లయన్స్ క్లబ్ గవర్నర్ లక్ష్మి బసవేశ్వర రావు డైరెక్టర్ కొడాలి కిషోర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చెక్ డ్యాంనకు స్థానిక సర్పంచ్ బోద్నం విఠల్ భూమిపూజ

కామారెడ్డి జిల్లా / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 08 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో సోమవారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చెక్ డ్యాం నకు స్థానిక సర్పంచ్ బోద్నం విఠల్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పి.రాజు మాట్లాడుతు ఈ చెక్ డ్యాం నిర్మాణం వల్ల 40మంది రైతులకు చెందిన సుమారు 100ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు.పశువులకు,వన్య ప్రాణులకు తాగునీటి వసతి ఏర్పడుతుందని తెలిపారు. భూగర్భ జలాలు పెరిగి సమీప బోర్ బావుల్లో నీరు పెరుగుతుందని తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా కాటేపల్లి గ్రామస్థులకు స్వచ్ఛంద సేవలు అందిస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయం, సేంద్రీయ ఎరువులు,కూరగాయలు, పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన కలిగిస్తామని తెలిపారు. పేదల ఆర్థిక పరిస్థతి మెరుగుపడటానికి కుట్లు,అల్లికలు లాంటి రంగాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు.ప్రతినెల రిలయన్స్ ప్రతినిధి ముకుందర్ రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు.రైతులు ఈ సమావేశాల్లో అధిక సంఖ్యలో పాల్గొని రిలయన్స్ ఫౌండేషన్ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ వీరేశం, ఆర్.ఎఫ్ ప్రతినిధి ముకుందర్, పాలకేంద్రం ప్రతినిధి షేఖ్ చాంద్ పాషా,రైతులు మల్లప్పపటేల్, మొగులాగౌడ్, చౌటకురి శంకర్ ,బుగుడాల హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ పి ఆర్ టి యు తెలంగాణ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు



వాయిస్ టుడే నిజామాబాద్: సోమవారం ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించాలని కోరారు ముఖ్యంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పదోన్నతుల్లో టెట్ నిబంధనను మినహాయింపుకు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దరఖాస్తు స్వీకరించి పరిశీలించారు

### ఎంపీడీవో గోపాలకృష్ణ చరవాణి ద్వారా తెలిపారు



వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుండి 11,750 దరఖాస్తులు స్వీకరించగా ఇందులోనుండి 4,400 దరఖాస్తులను ఆన్లైన్ చేసినట్టు ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు 6 గ్యారంటీ పథకాల కోసం ప్రజలు దరఖాస్తులను చేసుకున్నట్లు ఆయన తెలిపారు అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు అన్నింటిని ఆన్లైన్ చేసిన అనంతరం సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు గత నెల డిసెంబర్ 28వ తారీఖున ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 6ఆరవ తారీకు సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముసిన విషయం అధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలిసిందే ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా మండల అధికారులు గ్రామస్థాయి అధికారులు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని ప్రజా పాలన కార్యక్రమాన్ని మొదటి విడతలో విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు మొదటి విడతలో దరఖాస్తులు చేసుకొని ప్రజలకు నాలుగు నెలల అయిన తర్వాత ప్రభుత్వం మళ్లీ రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే అప్పుడు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు ప్రజా పాలన కార్యక్రమాలను బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు అలాగే జిల్లా అదనపు కలెక్టర్ చిత్రమిత్ర నెహ్రూ నగర్ కుర్నపల్లి ఆయా గ్రామాలలో ప్రజాపాలన కేంద్రాలను సందర్శించి ఆర్జీలను పరిశీలించారు మండల స్థాయి అధికారుల సైతం జిల్లా స్థాయి అధికారుల వెంట ఉన్నారు గ్రామ ప్రజాప్రతినిధులు యువకులు గ్రామపంచాయతీ కార్యదర్శులకు తమ వంతు సహకారాన్ని అందించినట్లు ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మశారత్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈ లింగం ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ కరటూరి సత్యనారాయణ బిల్లా రామ్మోహన్ శంకర్ నాయుడు విజయ్ గౌడ్ బొబ్బిలి శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్టియు టిఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

నర్సంపేట(వాయిస్ టుడే) పిఆర్టియు టిఎస్ చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మానవ వనరుల కేంద్రం నందు మండల విద్యాధికారిని రత్నమాల పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు ఇదునూరి రవీందర్ రెడ్డి చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మలా చేతుల మీదుగా పిఆర్టియు టిఎస్ చెన్నారావుపేట మండల శాఖ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంను ఉద్దేశించి మండల విద్యాధికారిని రత్నమాల మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో పిఆర్టియు టీఎస్ సంఘం చేస్తున్న కృషిని అభినందించడం జరిగింది . జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు టి ఎస్ సంఘానికి ప్రాథమిక సభ్యులే బలమని, ప్రాథమిక సభ్యుల సహకారంతోటే పిఆర్టియు సంఘం రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతుందని , ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని పేర్కొన్నారు. చెన్నారావుపేట మండల అధ్యక్షులు పూజారి సురేందర్ మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ చెన్నారావుపేట మండల శాఖ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల సాధనకు శక్తి వంచన లేకుండా పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గుండేటి మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి పోలేపల్లి రవి గుగులోతు శేఖర్ లడే రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు విజేందర్, ఆంజనేయులు వెంకటేశ్వర్లు, రాజేందర్ మండల కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి ఏరియా కుమారస్వామి జ్యోతి మాధురి లింగారెడ్డి అంజాద్ బాషా ప్రతాప్ రవిశంకర్ సంతోష్ రవి మల్లేష్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు



## పాకాల చివరి ఆయకట్టు వరకు నిరందిస్తాం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి

నర్సంపేట (వాయిస్ టుడే) పాకాల చెరువు కింద రబి పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈరోజు యాసింగి రబి పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములను లేపి నీటి విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న హనుమాన్ కట్ట మైసమ్మలకు పూజలు నిర్వహించి అనంతరం తూముల ద్వారా విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తూముల నుండి నీరు లీకేజీ ద్వారా పోతున్న మరమ్మత్తులు జరగలేదని రాబోయే ఖరీఫ్ నాటికి తూములను పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేసి నీటినిలువకు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**-నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న వైనం**

**-సిల్వర్ జూబ్లీ సంబరాలు జరుపుకున్న ఎన్ వి ఎన్ పాఠశాల విద్యార్థులు**

వరంగల్ 07 జనవరి (వాయిస్ టుడే ప్రతినిధి) 25 సంవత్సరాలు ఒకే పాఠశాలలో.. ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం వరంగల్ నగరంలోని ఖమ్మం ప్రధాన రహదారి ఎన్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం చోటుచేసుకుంది. 1998- 99 సంవత్సరంలో నూతన విద్యానిలయంలో పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ ఒకే చోట కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు.. వాళ్ళ కుటుంబ నేపథ్యం, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు మొదలైన విషయాలపై పూర్వ విద్యార్థులు తమ వివరాలను అనుభవాలను పంచుకున్నారు. తామంతా ఇక్కడికి రావడం అప్పుడు చదువుకున్న స్నేహితులతో కలిసి తమ అనుభవాలను అభిప్రాయాలను వెల్లడించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనందాన్ని పంచుకోవాలని తీర్మానించుకున్నారు. కష్ట సుఖాలలో ఒకరికొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని అనుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి సహ పంక్తి భోజనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనిష్, నజీర్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, కిరణ్, రాణి, శ్రీలత, శిరీష, జ్యోతి, సుభాషిని, స్వాతి పాల్గొన్నారు.

## శ్రీ విశ్వబ్రాహ్మణ సహకార సంఘం - తొర్రూర్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు , వాయిస్ టుడే న్యూస్ : శ్రీ విశ్వబ్రాహ్మణ సహకార సంఘం - తొర్రూర్ 2024 క్యాలెండర్ను సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో అంజనా చారి అర్బన్పురి పూర్ణచార్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గత ఏడాదికన్నా ఈ ఏడాది సహకార సంఘం సభ్యుల అభ్యున్నతికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సల్వోజు దేవేంద్ర చారి, కాసోజు శ్రీనివాసచారి, అబ్బనపురి బ్రహ్మాచారి, మునిగంటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు, కత్తి భగత్

మునగాల జనవరి 8(వాయిస్ టుడే ) యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు,కత్తి భగత్ అన్నారు. మండల పరిధిలోని ఎస్ ఎం పేట సమీపంలో 65 వ జాతీయ రహదారి ప్రక్కన తాడ్వాయి యూత్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు,కత్తి భగత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, శారీరిక దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ప్రతిభ ఉన్న గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడలను స్నేహపూర్వకంగా ఆడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రంరాజు కృష్ణ ప్రసాద్,కోండమీది సాంబయ్య, కోట వెంకటేశ్వర్లు, కోట మన్మధుడు,నెమ్మది రవి,జిల్లేపల్లి వంశీ,జిల్లేపల్లి శోభన్, కోట సైదిబాబు, వల్లోజ్ మురళి,కోట ఆలీ,సతీష్, వెంకటేశ్వర్లు, మచ్చ వెంకటేష్,గోపి,దేశగాని పాపయ్య, క్రికెట్ క్రిడాలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





## ఉల్లే రావు సూరయ్య కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

నర్సంపేట(వాయిస్ టుడే) దుగ్గొండి మండలం చల్లపర్తి(జీడికల్) గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఉల్లే రావు సూరయ్య కుటుంబానికి రూ,, 27332/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల యాదవ రెడ్డి ,గ్రామ ఉపసర్పంచ్ కోటగిరి భాస్కర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి శంకేష్ మహేందర్ వార్డు నెంబర్స్ శ్రీవాణి మహేందర్ కోల రవీందర్ మరియు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు గన్న శ్రీనివాసరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది



## ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన పందిరి నాగిరెడ్డి

కోదాడ ,జనవరి 8(వాయిస్ టుడే ప్రతినిధి) సోమవారం నాడు హైద్రాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి,తెలంగాణ జన సమితి సూర్యాపేట జిల్లా సెక్రెటరీ దొంతి రెడ్డి శ్రీనివాస రెడ్డి,రామాపురం కాంగ్రెస్ నాయకులు బారి వెంకన్న.ఈ సందర్భం గా నాగిరెడ్డి మాట్లాడుతూ ముకుందా పురం,ఆకుపాముల,రామాపురం గ్రామాల అడవి భూము లన్నింటికి లిఫ్టులు ఏర్పాటుచేసి సాగు నీరు అందేలా చొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ను కోరారు.

## తెలుగు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన కోదాడ DSP & చింతలపాలెం SI సైదిరెడ్డి



హుజుర్ నగర్, జనవరి 8, (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం, చింతలపాలెం మండలంలో సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన కోదాడ DSP & చింతలపాలెం SI సైదిరెడ్డి. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు.. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అయోధ్యకు ఆహ్వానము



ముక్తల్ జనవరి 08 వాయిస్ టుడే ప్రతినిధి: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో ఈ నెల 22న చేపట్టిన రాములవారి ప్రతిష్టాపన కార్యక్రమానికి మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ను ఆహ్వానించారు సోమవారం అయోధ్య రాములవారి పాదాల వద్ద ప్రత్యేకంగా పూజించిన అక్షంతలను హిందూ ధార్మిక సంస్థల ప్రతి నీధులు తమ చేతుల మీదుగా అందజేశారు పూర్వ విద్యార్థి పరిషత్ నాయకునిగా తనని గుర్తించి హిందూ ధార్మిక సంస్థల ప్రతి నిధులు ఆహ్వానించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ జి రాష్ట్ర కార్యదర్శిపండరీనాథ్ జి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పడకుల బాలస్వామి దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సుకు బాయ్ స్థానిక హిందూ ధర్మ ప్రచార ప్రతినిధులు గంగాధర్ గౌడ్ కావలి వెంకటేష్ ప్రతాప్ రెడ్డి వాటి భీమయ్య వెంకటేష్ నవ్వులే రాహుల్.

## ప్రభుత్వ ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ పోటీలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8: కలెక్టర్ పేషీ, ఆర్ అండ్ బి, రెవెన్యూ, పంచాయతి రాజ్ (డిపిఓ) శాఖల సిబ్బంది ఆదివారం రామవరం సాధన గ్రౌండ్స్ లో స్నేహపూర్వక క్రికెట్ పోటీలో పాల్గొన్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన కలెక్టర్ పేషీ జట్టు ఆర్ అండ్ బి జట్టుపై గెలుపొందారు. తదుపరి జరిగిన మ్యాచ్ లో రెవెన్యూ, పంచాయతి రాజ్ శాఖల జట్లు పోటీ పడగా పంచాయతి రాజ్ జట్టు విజయం సాధించింది. తుది పోరులో కలెక్టర్ పేషీ, పంచాయతీ రాజ్ జట్లు పోటీపడగా పంచాయతి రాజ్ జట్టు విజయం సాధించి విజేతగా నిలవగా కలెక్టర్ పేషీ జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ మేరకు సోమవారం కలెక్టర్ పేషీ జట్టును జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అభినందించారు. రానున్న రోజుల్లో జరిగే పోటీల్లో విజేతగా నిలవాలని, సాధన వల్ల క్రీడలో మెళకువలతో పాటు ఎంతో పరిణతి సాదిస్తారని చెప్పారు. నిరంతరం విధుల నిర్వహణలో నిమగ్నమై నప్పటికి క్రీడలు వల్ల మానసికంగా, ఉల్లాసంగా దృడంగా తయారవుతారని చెప్పారు. జిల్లా పంచాయతీ జట్టుకు కెప్టెన్ గా విక్రమ్, కలెక్టర్ పేషీ జట్టు కెప్టెన్ గా దినేష్, రెవెన్యూ జట్టుకు కెప్టెన్ గా నలిన్, ఆర్ అండ్ బి జట్టుకు గణేష్ కెప్టెన్ గా వ్యవహరించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు ఉన్నారు.



# కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8: కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం బొమ్మల కొలువును సేవ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి. హరిణి సత్యనారాయణ రావు ఎన్. కల్యాణి శ్రీనివాస్ మరియు జి. సునీత వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లేడీస్ క్లబ్ సభ్యులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ బొమ్మల కొలువును కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ.. సింగరేణిలో అన్ని మతాలవారు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సామరస్యంతో



అన్నదమ్ములలా కలిసి మెలిసి ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపేందుకు ఈ యొక్క బొమ్మల కొలువు కార్యక్రమము నిర్వహించుకోవటం సంతోషకరంగా ఉందని తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు మరియు వారి క్లబ్ టీం ఎంతో అద్భుతంగా మరియు అందంగా బొమ్మలకొలువును తీర్చిదిద్దారని ప్రసంశించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నవారికి జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జక్కం వాణి రమేష్, సుమతి రాంచందర్, నిమ్మి ఆనంద్, మాధవి నారాయణ రావు, జి. పద్మజా కోటిరెడ్డి, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి మరియు ఇతర లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా విద్యార్థుల చట్టాల పట్ల అవగాహ కలిగి ఉండాలి

## టౌన్ డిఎస్పి రెహమాన్ సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్య









భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి8: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం 2Town పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్యలు అన్నారు. రుద్రంపూర్ ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్,మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు – ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్/డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు, సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు. నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి, సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు, చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098, సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930,పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని, లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని,ఆన్లైన్ బెట్టింగ్,గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2Town ఇన్స్పెక్టర్ రమేష్,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..



## ఇంటింటికి అయోధ్య అక్షింతలు

జనవరి 8 రామకృష్ణాపూర్ (వాయిస్ టుడే) ప్రతినిధి రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 20 వ వార్డులో శ్రీరామ భక్తులు అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలు ఇంటింటికి ఇవ్వడం జరిగింది.శ్రీనివాస్ నగర్ కు చెందిన భక్తులు సాంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతోమంగళహారతు లతో డీజే చప్పులతో పట్టణంలోని కోదండ రామాలయం గుడికి చేరుకొని అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షంతలను తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా సభ్యులు వేముల హరిప్రసాద్ రామాలయ టెంపుల్ పురోహితులు అంబా ప్రసాద్ చేతుల మీదుగా తీసుకొని గణేష్ టెంపుల్ రాజీవ్ చౌక్ మీదుగా శ్రీనివాస్ నగర్ చేరుకొని ఇంటింటికి జయ రామ అనే జపంతో అక్షంతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల సరస్వతి అశోక్ దంపతులు, భాగ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతులు, వేముల రాజేశం రాజా మల్లమ్మ దంపతులు, మామిడాల సులోచన రాజయ్య దంపతులు, హనుమండ్ల సత్యం దంపతులు, రమణయ్య దంపతులతో పాటు పచ్చిక లక్ష్మారెడ్డి దంపతులతో పాటు శ్రీ రామ భక్తులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు పంపిణీ చేసిన శ్రీరామ భక్తులు



గంభీరావుపేట జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని ముస్తఫానగర్ గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు మేళ తాళాలతో డప్పు చప్పుల్లతో పంపిణీ కార్యక్రమం జరిగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. గ్రామంలోని ప్రతి వీధిలో గడపగడపకు అక్షింతలు పంపిణీ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు గౌరనేని ప్రసాద్ రావు, దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, శివంది దేవేందర్, నర్సింగరావు, జనగామ నారాయణరావు, ప్రశాంత్ రావు, కొక్కు దేవేందర్, బండ రమేష్, అజయ్, వినీత్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అక్రమాలను అరికట్టాలి

**పిడీఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశం**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జే ప్రశాంత్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో**



సిద్దిపేట, 8 జనవరి (వాయిస్ టుడే) హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజాపాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా బియ్యం నిల్వలను చేరవేయడం సాధ్యం కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లులను అధికారులు నిరంతరం సందర్శిస్తూ, పూర్తి స్థాయిలో మిల్లింగ్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టించినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## పండుగకు ఊరికి వెళుతున్నరా.. తస్మాత్ జాగ్రత్త... కొన్ని సూచనలు పాటించండి: మేడిపల్లి సీఐ సైదులు

మేడిపల్లి, జనవరి 08 (వాయిస్ టుడే) : సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్తే తస్మాత్ జాగ్రత్త కొన్ని సూచనలు పాటించాలని అని మేడిపల్లి సీఐ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మేడిపల్లి లో కరపత్రం విడుదల చేసారు. ఆపై ఆటో ద్వారా కాలనీలలో ప్రజలకు మైక్ ద్వారా ప్రచారం చేసారు. వారు మాట్లాడుతూ ఇంటిలో విలువైన వసువులు, నగదు,పత్రాలు ఉంచవద్దని, ఇంటి ముందు తలుపు సెంట్రల్ లాక్ చేసి గొళ్ళెం పెట్టాలని, ఇంటి ముందు చెప్పులు ఉంచాలని,గేటుకు లోపల నుండి తాళం వేయాలని, ఇంట్లో ముందు గదిలో లైట్ వేయాలని,ఇంట్లో కాలనిలో సీసీ కేమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,నమ్మకమైన వారికీ చెప్పాలి, అలానే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, తాళం వేస్తే డోరుకు కర్టెన్ వేసి కవర్ చేయాలని సూచించరు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ



సిద్దిపేట, 08 జనవరి (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) 2017 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన డాక్టర్ బి.అనురాధ (ఐపిఎస్) సోమవారం సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆఫ్ పోలిస్ గా బాద్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చారు. ఆమె ఇదివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ డిసిపిగా విధులు నిర్వర్తిస్తు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలిపై సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలిస్ గా జిల్లాకు విచ్చేశారు.

## విలువైన భూ రికార్డులను భద్రతగా భద్రపరచాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి, 8 : ఎంతో విలువైన భూ రికార్డులను అత్యంత భద్రతగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కార్యాలయంలో వంద సంవత్సరాల భూ రికార్డులు భద్రపరచుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలా విలువైన రికార్డులని, అత్యంత భద్రంగా భద్రపరచాలని చెప్పారు. రికార్డు రూమును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి పోటెత్తిన జనం...46 ఫిర్యాదులు

**అత్యధికంగా పోలీస్ శాఖకు పై 39, గిరిజన సంక్షేమం, ఉపాధి శాఖకు రెండు, భూమి కొలతలు, ఆబ్కారీ, మహిళా శిశు సంక్షేమానికి ఒక్కో వినతి చొప్పున ఫిర్యాదులు..**

కామారెడ్డి బ్యూరో జనవరి 8 (వాయిస్ టుడె) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి డిఆర్డిఓ సాయన్న తో కలిసి 46 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, జిల్లా పంచాయతీ, పోలీస్ శాఖకు సంబంధించి 39 దరఖాస్తులు రాగా గిరిజన సంక్షేమం, ఉపాధి శాఖకు సంబంధించి రెండు వినతుల చొప్పున, భూమి కొలతలు, ఆబ్కారీ, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి ఒక్కో వినతి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా అట్టి ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు ఎండార్స్ చేస్తూ ఆర్జీలను పెండింగ్ పెట్టకుండా వాటిని పరిశిలించిత్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో వచ్చే సమస్యలను సంబంధిత తహసీల్దార్లు, మండల పరిషద్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవవధిలోగా కంప్యూటర్ నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## లక్ష్యాలు పూర్తి చేసే వరకు సంబంధిత మిల్లులను అధికారులు తనిఖీలు చేపట్టాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

కామారెడ్డి బ్యూరో జనవరి8 (వాయిస్ టుడే): సిఎంఆర్ డెలివరీ టార్గెట్ ను పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. లక్ష్యాలు పూర్తి చేసే వరకు సంబంధిత మిల్లులను అధికారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్ లు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, ప్రతిరోజు టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన (6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణ వేగవంతంగా స్పష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు, లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మల్లికార్జున బాబు, డిఎం సివిల్ సప్లై అభిషేక్ సింగ్, డి ఎల్ పి ఓ సాయి బాబా పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన కరెంట్ చాఫ...




కామారెడ్డి బ్యూరో జనవరి8 వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లాలో విద్యుత్ శాఖ ఏ.ఈ ఏసీబీకి చిక్కారు సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగింది. నిజామబాద్ ఏసీబీ అధికారులు ఏ.ఈ రాజు 12,500రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వలపన్ని పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ లో ఏ.ఈ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 9 జనవరి, 2024



# 'సలార్' సక్సెస్ సెలబ్రేషన్స్.. హ్యాపీ మూడ్‌లో ప్రభాస్, ప్రశాంత్ నీల్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్, 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'సలార్'. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఈ ఏడాది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలిరోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది సలార్. ఇక ఇప్పటివరకు ఈ సినిమా కలెక్షన్స్ చూసుకుంటే.. 17 రోజుల్లో రూ.687 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. సినిమా చివరలోనే సలార్-2 గురించి అనౌన్స్ చేయడంతో శౌర్యాంగ పర్వంపై అంచనాలు మరింతగా పెరిగాయి. సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అంతా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ మూవీ ప్రస్తుతం మంచి టాక్‌తో సక్సెస్‌ఫుల్‌గా ప్రదర్శించబడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం సలార్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మైత్రి మూవీ మేకర్స్ చిత్ర నిర్మాణ కార్యాలయంలో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్, దర్శకుడు ప్రశాంత్ నీల్ సందడి చేశారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# పవన్ కల్యాణ్ 'ఓజీ' చేతులు మారలేదు.. క్లారిటీ ఇచ్చిన మేకర్స్



రీసెంట్‌గా బ్రో సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్. ఆయన నుంచి వస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ఓజీ . రన్ రాజా రన్, సాహో చిత్రాల ఫేం సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా చేతులు మారినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను డీవీవీ సంస్థ భారీ మొత్తానికి పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అప్పగించినట్లు కథనాలు వచ్చాయి. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఫ్యాన్స్ నిజమే అనుకోని షేర్ చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వార్తలపై తాజాగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ క్లారిటీ ఇచ్చింది. "ఓజీ మాదే.. ఓజీ ఎప్పటికీ మాదే" అంటూ చిత్ర బృందం రాసుకోచ్చింది. ఓజీ చిత్రం ఎలా ఉండబోతుందనే విషయంలో తమకు ఫుల్ క్లారిటీ ఉందని. మేము దాని దిశగా ముందుకు సాగుతున్నాము. పవన్ కల్యాణ్ కు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు. "చిరుత బాగా ఆకలి మీద ఉంది. ఒక్కసారి వేటకు వచ్చిందంటే ఇంకేమీ మిగలదు" అంటూ డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ రాసుకోచ్చింది.



# రామాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందింది.. కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తా


ఉత్తరప్రదేశ్ అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఓ చారిత్రక ఘట్టమని అన్నారు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి . ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 'హనుమాన్' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామాలయ ప్రారంభోత్సవానికి తనకు ఆహ్వానం అందినట్లు చెప్పారు. జనవరి 22వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి ఆ ఉత్సవానికి హాజరు కాబోతున్నట్లు వెల్లడించారు. యావత్తు భారతావని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి సమయం దగ్గరపడుతోంది. జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగనున్నది. ఈ వేడుకలకు ఓ వైపు చకాచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. పది రోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు జనవరి 16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 22వ తేదీ మధ్యాహ్నం 12.45-1.00 గంటల మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.



# శరవేగంతో దేవర

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ భారీ చిత్రం 'దేవర'తో మాస్ అవతార్‌లో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 5న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతోంది.

# కొత్తవాళ్ళల్లో ఉండే కసి నాకిష్టం



కింగ్ నాగార్జున తాజా చిత్రం 'నా సామిరంగ'. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుతున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. "నా సామిరంగ" సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు.

నేను మొదటి నుంచి సెలక్టివ్ గానే చేస్తున్నాను. దీనిని అందరూ అంగీకరిస్తారు. ఒక సినిమాకి హైప్ అనేది రిలీజ్ అయ్యే పాటల ద్వారా వస్తుంది. ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్ కి కొంచెం కూడా పని చేయదని భావిస్తాను. నా వరకూ బాగా వర్క్ చేయాలి. డైరెక్టర్ బాగా తీయాలి. అది జనాలకి కనెక్ట్ కావాలి. నాగార్జున గారితో పని చేయడం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎప్పుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. కొత్త దర్శకుడు బిన్నీ ఈ సినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితో పని చేస్తారు. అలాంటి కొత్త దర్శకులతో పని చేయడం ఆసక్తిగా వుంటుంది!!





# విజయ్-రష్మిక నిశ్చితార్థం!

విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఇద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని చాలాకాలంగా వార్తలొస్తున్నాయి. తాజాగా ఓ అడుగు ముందుకేసి ఏకంగా నిశ్చితార్థం వరకూ వెళ్లిపోయారంటూ పలు మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి రెండో వారంలో ఈ జంట నిశ్చితార్థం జరగనుందంటూ కథనాలు పలు వెబ్‌సైట్స్‌లో దర్శనమిచ్చాయి. తాజాగా ఈ విషయంలో స్పష్టత వచ్చింది. నెట్టింట వైరల్‌గా మారిన ఈ కథనాలపై విజయ్ టీమ్‌ను సంప్రదించగా... అందులో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎవరూ వాటిని నమ్మవద్దని తెలిపారు.

'గీత గోవిందం', చిత్రం కోసం వీరిద్దరై తొలిసారి జత కట్టారు. ఆ తర్వాత డియర్ కామ్రేడ్'లో మరోసారి కలిసి నటించారు. వరుసగా రెండు చిత్రాల్లో నటించడంతో ఇద్దరి మధ్య సన్నిహిత్యం పెరిగింది. ఇద్దరూ కలిసి టూర్స్, డిన్నర్స్‌కు వెళ్తుండటంతో ఇద్దరూ ప్రేమలో ఉన్నారంటూ గతంలో ప్రచారం జరిగింది. మేమిద్దరం స్నేహితులం మాత్రమే అంటూ పలు సందర్భాల్లో క్లారిటీ ఇచ్చారు. అయినా ఆ గాసిప్స్ ఆగలేదు. ఇటీవల రష్మిక 'యానిమల్'తో చక్కని విజయం అందుకుంది. పస్తుతం ఆమె 'పుష్ప 2'లో నటిస్తున్నారు. 'ఖుషి' తర్వాత విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పరశురామ్ దర్శకుడు. మృణాల్ ఠాకూర్ కథానాయిక. గౌతమ్ తిన్ననూరితో మరో ప్రాజెక్ట్ చేస్తున్నారు విజయ్.



# నాపై తప్పుడు వార్తలు రాస్తే తాట తీస్తా.. దిల్ రాజు హెచ్చరిక

తప్పుడు వార్తలు రాసే వెబ్‌సైట్లపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంక్రాంతికి ఏదో రకంగా తనపై విమర్శలు చేస్తున్నారని, ఇకపై తన గురించి తప్పుడు వార్తలు రాస్తే తాటతీస్తానంటూ ఆ వెబ్‌సైట్లను ఉద్దేశించి హెచ్చరించారు.

హనుమాన్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవి మాట్లాడిన మాటలను కొన్ని ప్రముఖ వెబ్‌సైట్లు తప్పుగా వక్రీకరించాయని దిల్‌రాజు మండిపడ్డారు. " ఇండస్ట్రీలో పక్కనే ఉంటూ మనపై రాళ్లు వేస్తారు. ప్రతి సంక్రాంతికి సినిమాలు విడుదలవుతుంటాయి. కానీ సంక్రాంతి టైంలోనే నాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఏడెనమిదేండ్లుగా ఇది నడుస్తూనే ఉంది. మీరు నాపై ఏదో రాసి మీ వెబ్‌సైట్ల ఇంపార్టెన్స్‌ను పెంచుకోవడానికి వేరే వాళ్లను ఎందుకు వాడుకుంటున్నారు. మీకు ఇది అవసరమా" అని దిల్ రాజు ప్రశ్నించారు. " దిల్ రాజు ఏం రియాక్ట్ అవడు. సాఫ్ట్‌గా వెళ్తాడనుకుంటున్నారా ? తాట తీస్తా. సాఫ్ట్‌గా ఉండాలని చాలా రోజుల నుంచి ఓపిక పడుతున్నా. ఈరోజు నుంచి ఊరుకునే ప్రసక్తే లేదు. వ్యాపార పరంగా వచ్చే కొన్ని కాంట్రవర్సరీలను మీరు అడ్వాంటేజ్‌గా తీసుకుని కొన్ని వెబ్‌సైట్లు, కొన్ని యూట్యూబ్ ఛానల్స్‌కు వాడుకుంటున్నారు. అది తప్పు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.